జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 09 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 32 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్ఠి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## భవానీపూర్‌లో మమత నామినేషన్

**కోల్‌కతా,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో

మిగతా1 2లో..

## వనపర్తి పర్యటనకు హరీష్‌కు గ్రీన్ సిగ్నల్


**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు వనపర్తి పర్యటనకు తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హరీశ్ రావుకు వనపర్తి జిల్లాలో పర్యటించేందుకు అనుమతినిస్తూ

మిగతా 2లో..



# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

- 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్
- హార్ముజ్‌పై సుంకాలు విధింపుకు సమర్ధన
- కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి
- ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్
- స్వాగతించిన భారత విదేశాంగ శాఖ



**వాషింగ్టన్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం మిగతా 2లో..

## యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

### భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరో వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి.

# లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

- ఇరాన్ ఆయిల్ రిఫైనరీపై దాడి! 2
- లావన్ ద్వీపంలో భీకర దాడులు
- 100 ఎయిర్ స్ట్రయిక్స్‌తో అటాక్
- ఇరాన్ పలు దేశాలపై ప్రతి దాడులు
- కువైట్, గల్ఫ్ అరబ్ దేశాలపై గురి



# చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

### సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎప్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. మిగతా 2లో..

## ఖర్చుగా కాదు.. భాగస్వామ్యంగా చూడండి

- ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి..
- అవసరమైన సహకారం మేం అందిస్తాం
- సిఎస్ఆర్ నిధులపై పెనీల ప్రతినిధులతో .రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము మిగతా 2లో..



## నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు
- ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ
- రూ.41,533.81 కోట్లు కేటాయింపు
- జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

**న్యూఢిల్లీ,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా మిగతా 12లో..

# సుదీర్ఘ విచారణ.. తీర్పు వాయిదా

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

### విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

### తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. మిగతా 2లో..

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

### సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా? మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ

మిగతా 12లో..

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరువాత తెలంగాణపై ఫోకస్

- ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు
- నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు
- మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర

మిగతా 12లో..

## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

### ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు.. మరో యువకుడు మృతి

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. మూడు కుటుంబాల్లో కడుపుకోత పెట్టాడు. ముగ్గురు యువకులు దర్మరణం చెందారు. భవిష్యత్‌పై ఎంతో కలలతో ఇంజనీరింగ్‌లో అడుగుపెట్టిన ఇద్దరు విద్యార్థులు అసువులు బాసారు. వివరాల్లోకి వెళితే.. సాగర్ రోడ్డు

మిగతా 12లో..




# మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని

- వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
- నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూమలుపై నిందలు
- హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా
- మండిపడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ మిగతా 2లో..



## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

### వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన

### వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్,,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం!

అమెరికా–ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్దంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో–ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని–20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు–డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

మొదటిపేజీ తరువాయి..

టెలి అవీవ్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీతావహ దాడులకు పాల్పడింది. 10నిమిషాల వ్యవధిలో లెబనాన్ లోని పలు ప్రదేశాలపై 100 ఎయిర్ స్ట్రయిక్స్ చేసింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల హాహాకారాలతో అక్కడి పరిస్థితులు దారుణంగా మారాయి. దాడులు జరిగిన ప్రాంతాల్లో అంబులెన్సులు, వైద్య సిబ్బంది సహాయక చర్యలు కొనసాగి స్తున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. క్షతగాత్రులతో లెబనాన్‌లోని అన్ని ఆసుపత్రులు నిండిపోయాయని ఆరోగ్య మంత్రి తెలిపారు. 1982 తర్వాత లెబనాన్‌పై ఇదే అతిపెద్ద దాడి అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో లెబనాన్‌లో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ మృతి చెందారు. బీరుట్ సహా పలు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ దేశంపై దాడులు చేయడానికి హెజ్‌బొల్లా ఉపయోగించే కమాండ్–అండ్–కంట్రోల్ కేంద్రాలు, ఉగ్ర స్థావరాలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఇరాన్‌తో అమెరికా–ఇజ్రాయెల్ చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక సీజ్‌÷ర్ ఒప్పందంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. నేషనల్ ఇరానియన్ ఆయిల్ రిఫైనింగ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ దాడిలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది , భద్రతా బృందాలు వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చాయి. నాసా శాటిలైట్ చిత్రాలు కూడా లావన్ ద్వీపంలో మంటలు చెలరేగినట్టు ధ్రువీకరించాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి ఉండగానే ఈ దాడి జరగడం అంతర్జాతీయ సమాజంలో ఆందోళన కలిగిస్తోంది. దీంతోపాటు ఇరాన్ కూడా కువైట్,యూఏఈ వంటి గల్ఫ్ అరబ్ దేశాలపై దాడులు చేసినట్టు నివేదికలు అందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందాన్ని వాషింగ్టన్ సాధించిన సంపూర్ణ విజయంగా అభివర్ణించారు. ప్రపంచ చమురు సరఫరాకు అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని ఇరాన్ తక్షణమే సురక్షితంగా తెరిచేందుకు అంగీకరించింది. అమెరికా రెండు వారాల పాటు ఇరాన్‌పై ఎటువంటి దాడులు చేయదు. ఒప్పందం కాలంలో ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నమైన యురేనియంను సురక్షితంగా పర్యవేక్షించేలా ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు.

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

మొదటిపేజీ తరువాయి..

జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు.

# వనపర్తి పర్యటనకు హరీష్‌కు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

ఆదేశాలు జారీ చేసింది. హరీశ్ రావు పర్యటనకు అనుమతి లేదన్న జిల్లా ఎస్పీ ఆదేశాలను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. గొల్లపల్లి రిజర్వాయర్‌ను వ్యతిరేకిస్తూ స్థానిక రైతులు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, వారికి మద్దతుగా మాజీ మంత్రి అక్కడి పర్యటించి భారీ బహిరంగ సభ పెట్టాలని నిర్ణయించారు.ఈ సభకు తొలుత జిల్లా ఎస్పీ అనుమతులు ఇచ్చారు. అనంతరం అకస్మాతుగా అనుమతులు రద్దు చేస్తున్నట్లు బుధవారం నాడు ప్రకటించారు. దీనిపై ఆగ్రహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తొలుత అనుమతులు ఇచ్చి ఆపై నిరాకరించారంటూ పిటిషన్ వేశారు. సభకు అనుమతులు ఇప్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై నేడు ధర్మాసనం విచారణ చేపట్టగా.. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే హరీశ్ రావుకి అనుమతి నిరాకరించినట్లు పోలీసుల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు అనుమతి తీసుకున్నా చివరి నిమిషంలో నిరాకరించారని హరీశ్ రావు తరఫు న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం సభకు పర్మిషన్ ఇస్తూ ఆదేశాలిచ్చింది.

# మంత్రులపై బురదజల్లడమే బీఆర్ఎస్ పని



మొదటిపేజీ తరువాయి..

భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు.

# భవానీపూర్‌లో మమత నామినేషన్

అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు.

# చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ–16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చేనేత రంగంలో ఏకీకృత టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ లేఖ రాశారు. పాత విధానంలోనే టీఎస్‌సీవో ద్వారా దుస్తులు కొనుగోలు చేయాలని కోరారు. మార్చి 11 న ఇచ్చిన జీవోను యథాతథంగా అమలు చేయాలని , విద్యార్థుల యూనిఫామ్ తయారీ కి సంబంధించిన 105 కోట్ల రూపాయల ఆర్డర్‌ను టీఎస్‌సీవోకు ఇవ్వాలన్నారు. వివిధ సంక్షేమ శాఖలకు అవసరమయ్యే దుస్తులను టీఎస్‌సీవో ద్వారానే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాకుండా, వేలాది కుటుంబాల జీవనాధారమని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని వెల్లడించారు. ఈ రంగాన్ని కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చేనేత కళాకారులకు, కార్మికులకు ఎంతో మేలు చేశాయని గుర్తు చేశారు.గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ సంస్థలకు చేనేత వృత్తికి సంబంధించిన ఏ వస్తువు అవసరమైనా, రాష్ట్ర చేనేత సహకార సంస్థ ద్వారా చేనేత సహకార సంఘాల నుంచి కొనుగోలు చేసే విధానం అమల్లో ఉండేదని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల నేతన్నలకు సంవత్సరం పొడవునా నిరంతర ఉపాధి లభించిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుని లక్షలాది నేతన్నల జీవనోపాధిని కాపాడాలని కోరారు.

# సుదీర్ఘ విచారణ.. తీర్పు వాయిదా

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు.

# ఖర్చుగా కాదు.. భాగస్వామ్యంగా చూడండి



మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు.

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

మొదటిపేజీ తరువాయి..

విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు.

**LOST OF DOCUMENTS**

I, Patel Lakshmi Narayana, S/o Ramaiah, Age: 57 years, Occupation: Government Teacher, residing at H.No. 14-2-66, 3rd Lane, Venkateswara Colony, Bhadrachalam – 507111, Bhadradri Kothagudem District, hereby inform that my original property documents relating to the below mentioned property have been lost/misplaced on 10-03-2026 at Ambedkar Center, Bhadracham. Property Details: Plot No: 29, measuring 220 Square Yards Survey No: 24 Document No: 3763/1992Registered at SRO Hayathnagar Situated at Dharmasai Nagar, Laskerguda Village, Hayathnagar Mandal, Ranga Reddy District.

If anyone finds the above said documents, please return them to the below contact no.

**Contact: 9440308317**

**CHANGE OF NAME**

I, MUNEERA VIRANI W/O ABDUL HAMEED (old name) born on 13-03-1988 at Adilabad earlier was Holding Passport No. G4096663 DT: 16-07-2007 hereby changing my Name and henceforth in future I would be known as MUNEERA W/O ABDUL HAMEED (new name) H.No. 4-5-629/1/A Bhukthapur, Adilabad -504001 Telangana State.

DECLARANT.
MUNEERA
W/O ABDUL HAMEED

Place: Adilabad
Date: 04-04-2026

# విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం: మంత్రి శ్రీహరి

## వనపర్తిలో రూ.1.20 కోట్లతో ఎస్సీ బాలికల హాస్టల్ ప్రారంభం

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): ఎంపీ లాడ్స్ నిధులతో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ భవనాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడాశాఖ మంత్రి వాకిటి



శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి లు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పీర్లగుట్టలో నిర్మించిన ఈ హాస్టల్ భవనం ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించబడిందని తెలిపారు. అనంతరం మర్రికుంటలోని కేజీబీవీ పాఠశాలలో రూ.80 లక్షలతో చేపట్టనున్న అదనపు మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, తాను సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో చదివిన అనుభవంతో ఇలాంటి హాస్టళ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు





పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,సిబ్బందికి సూచించారు.సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల,గద్వాల తహసీల్దార్ హరికృష్ణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం ఉండకూడదు : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



భాగంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) మధుసూదన్ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్టీ లెవెల్ వర్కర్లతో మాట్లాడిన ఆయన, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం, క్రమం తప్పకుండా నిర్వహించాలని స్పష్టం చేశారు. నగరంలో పరిశుభ్రతను కాపాడటంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని సూచించారు. ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించడం స్థానిక సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి వార్డు స్థాయిలో పారిశుద్ధ్య పనులను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.

# తడకలి వారి తండా గ్రామపంచాయతీ లో సీఎంఆర్ చెక్కుల పంపిణి

కొల్లాపూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: పెంట్లవెల్లి మండలం పరిధిలోని తడకల వారి తండా గ్రామం లో అనారోగ్య కారణాల తో చికిత్స పొందిన బాధితురాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,



సీఎంఆర్ సహాయ నిధి కింద సీఎం ద్వారా మంజూరైన చెక్కును గ్రామ కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్ గారి సహకారంతో తడకలి వారి తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తడకల కవలమ్మ వైఫ్ ఆఫ్ నరసింహా కు సీ.ఎం.ఆర్ చెక్ అందజేశారు.ఈ సందర్భంగా తడకల వారి తండా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మినిగా శ్రీనివాసులు మరియు మినిగా గణేషు నెంబర్ కురుమయ్య రెండో వార్డ్ నెంబర్ టి రాము మరియు మినిగా సుధాకర్ ఆర్ కృష్ణయ్య నాయుడు మినిగా రవి మినిగా జగదీష్ మినిగా నరసింహా వారితో పాటు ఉన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి సన్ గ్లాసెస్ పంపిణీ: ఎండ తీవ్రతలో ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి బ్యూరో) తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రాఫిక్ సిబ్బందికి సన్ గ్లాసెస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లోని ఎస్పీ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి సిబ్బందికి సన్ గ్లాసెస్‌ను స్వయంగా అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ సిబ్బంది ఎండ తీవ్రతలో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారి కళ్ల రక్షణతో పాటు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లాకు కేటాయించిన సన్ గ్లాసెస్‌ను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎండలు ఎక్కువగా ఉన్న ప్రస్తుత కాలంలో ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిహైడ్రేషన్ సమస్యలు నివారించేందుకు తరచూ నీరు, ఓఆర్‌ఎస్ ద్రావణాలు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఉండగా టోపీ, సన్ గ్లాసెస్ తప్పనిసరిగా వినియోగించుకోవాలని, లెమన్ వాటర్, బట్టర్‌మిల్క్ వంటి ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యసేవలను సంప్రదించాలని, విధుల సమయంలో అలసట, తలనొప్పి, తల తిరగడం వంటి సమస్యలు ఉంటే పై అధికారులకు వెంటనే తెలియజేయాలని అన్నారు.



రోజువారీ విధుల్లో మధ్య మధ్యలో విరామాలు తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పొలిటికల్ అఫైర్స్ కమిటీతో పార్టీకి పటిష్ఠ దిశ: డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి

- రైల్వే లైన్ పూర్తి కాకపోతే పాదయాత్ర: మల్లు రవి
- రిజర్వాయర్ అంశంపై మేఘారెడ్డి ఘాటు విమర్శలు
- పార్టీ బలోపేతానికి కీలక నిర్ణయాలు నాయకుల స్పష్టీకరణ

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): జిల్లా స్థాయిలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పి ఏ సి) ఏర్పాటుతో పార్టీ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పి ఏ సి సమావేశంలో పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల



చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. శివసేన రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో పిఏసీ ఏర్పాటు పార్టీకి వ్యూహాత్మకంగా కీలకమని, ఎన్నికల టికెట్ల కేటాయింపు, రిజర్వేషన్లు వంటి అంశాల్లో ఈ కమిటీ నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. కమిటీలో 17 మంది సభ్యులు ఉంటారని చెప్పారు. పార్టీ విస్తరణలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఎ-1, బిఎల్ఎ-2) నియామకాలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన నమూనా సిద్ధమైన వెంటనే ఈ నెల 30లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ చేతుల మీదగా శంకుస్థాపన చేపట్టాలని తీర్మానించినట్లు వెల్లడించారు. మాచర్ల–గద్వాల రైల్వే లైన్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యేలతో కలిసి పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. గొల్లపల్లి–చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన బీఆర్ఎస్ నాయకులదేనని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గతంలో అనుమతులు ఇచ్చిన వారు ఇప్పుడు దీక్షలకు మద్దతు తెలపడం రాజకీయ నాటకమని విమర్శించారు.బీజేపీ "ఓటు చోర్" వ్యవహారంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వెలుగులోకి తెచ్చారని మధుసూదన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతృ మరణాల నివారణకు సమగ్ర చర్యలు అవసరం : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష



సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 7 మంది గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణించినట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు. వీరిలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 5 మంది, పట్టణంలోని ఎస్ఎస్ హాస్పిటల్‌లో ఒకరు, హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఒకరు మరణించినట్లు వెల్లడించారు.

ఈ నేపథ్యంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది మాతృ మరణాలు తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నమోదైన ప్రతి కేసును సమగ్రంగా విశ్లేషించి కారణాలను గుర్తించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచడం అత్యంత కీలకమని సూచించారు. గ్రామ స్థాయిలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన సిబ్బంది, ఔషధాలు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర ప్రసూతి సేవలు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. రిఫరల్ కేసులను వేగంగా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే విధానాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి మాతృ మరణాన్ని గంభీరంగా తీసుకుని దాని పై పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మాతా-శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డా. శివకాంత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని అధికారులు అభిప్రాయపడ్డారు.

# డీసీసీ నూతన కమిటీ ప్రమాణస్వీకారం విజయవంతం – సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి బ్యూరో) డీసీసీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. డీసీసీ



నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం ఆ న ంద దాయ క మ ని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహబూబ్‌నగర్ జిల్లాకు తొలిసారి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకడం విశేషమన్నారు. డీసీసీ కమిటీ నియామకంతో జిల్లాలో పార్టీకి నూతన ఒరవడి ప్రారంభమైందని, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తల సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త పట్టుదలతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గట్టు మండలంలో పేదల ఆర్థికాభివృద్ధికి లైవ్లీహుడ్ ఇన్‌క్లూజివ్ ప్రోగ్రాం

గద్వాల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో




నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్‌లో భాగంగా గట్టు మండలంలో పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తెలంగాణ లైవ్లీహుడ్ ఇన్‌క్లూజివ్ ప్రోగ్రామ్ అమలు చేయబడుతోంది.ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రోగ్రామ్‌లో భాగంగా గట్టు మండలంలోని అత్యంత వెనుకబడిన 15 గ్రామాలను ఎంపిక చేసి,అక్కడ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లను నియమించనున్నారు.ఈ సమన్వయకర్తలు ఆయా గ్రామాల్లో నిరుపేదలను గుర్తించి, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలపై సర్వే నిర్వహిస్తారు.ఆర్థిక సమస్యలు ఉన్న వారికి ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ద్వారా,అలాగే ప్రభుత్వ పథకాల కింద అర్హులను గుర్తించి ఆర్థిక సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది.ఎంపికైన గ్రామాల్లో ప్రతి 25 కుటుంబాలకు ఒక కోఆర్డినేటర్‌ను నియమించి,వారికి రెండు సంవత్సరాల పాటు వేతనం అందించనున్నారు.ఈ కోఆర్డినేటర్లు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తారు.కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి మండల స్థాయి అధికారులను కూడా భాగస్వాములను చేసి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగ నున్నారు. స మ న్వయ క ర్త లుగా గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు లేదా కుటుంబ సభ్యురాళ్లను ఎంపిక చేస్తారు.వారి వయస్సు 22 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి.కనీసం పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు, గతంలో ప్రభుత్వ శాఖల్లో రిసోర్స్ పర్సన్లుగా పనిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తారు.ఎంపికైన సమన్వయకర్తలు లబ్ధిదారులకు సలహాలు ఇవ్వడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కూడా అందించాలి.మైక్రో ఫైనాన్స్, సేవింగ్స్,క్రెడిట్ నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు.అలాగే తమ పరిధిలోని కుటుంబాల ఇళ్ల సందర్శనలు నమోదు చేయడం,సమావేశాలు మరియు చర్చా కార్యక్రమాలు నిర్వహించడం వారి బాధ్యతగా ఉంటుంది.ఈ ఇన్‌క్లూజివ్ ప్రోగ్రామ్ ఐదు సంవత్సరాలపాటు కొనసాగుతుంది.ఎంపికైన కుటుంబాలకు ప్రతి ఏడాది ఆర్థికాభివృద్ధికి ఇన్సెంటివ్స్,రుణాలు అందిస్తారు.పేద ప్రజల మౌలిక వసతులు,ఆర్థిక, సామాజిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ పథకాల ద్వారా పూర్తి సహకారం అందించనున్నారు.ఈ కొత్త పథకం ద్వారా గట్టు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశముందని,దీనిని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మంత్రాలయం పీఠాధిపతులకు ఆహ్వానం పలికిన శేషదాసుల వంశస్థులు

మల్దకల్ ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర



స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ శేష దాసుల 141 వ,ఆరాధన మహోత్సవాలు ఈనెల 23 నుండి 25 వరకు జరుగుతాయి.ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శేషదాసుల వారి అష్టమి సందర్భంగా హన్నాలి ప్రహల్లాద చారి ఆధ్వర్యంలో శ్రీశేష దాసుల వంశీయులు ధీరేంద్ర దాస్,రాఘవేంద్ర దాస్,విష్ణు తీర్థ లు బుధవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శుభుదేంద్ర తీర్థ శ్రీపాదులు వారిని కలిసి ఆరాధన ఉత్సవాల ఆహ్వాన పత్రికను స్వామీజీకి అందజేసి ఆశీర్వాదం పొందడం జరిగింది.ఈకార్యక్రమంలో పట్వారి అరవిందరావు, బాబురావు,సత్యనారాయణ చారి,రమేష్ ఆచారి,చంద్రశేఖర రావు,ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం బాధిత కుటుంబానికి అజయ్ కుమార్ పరామర్శ

- భూ వివాదంతోనే నిప్పు పెట్టారని బాధితుల ఆరోపణ.. విచారణకు మాజీ ఎంపీపీ డిమాండ్



**నెక్కొండ, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** నెక్కొండ మండలం అమినపేట్ గ్రామంలో గడ్డి వాము దగ్ధమైన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన చిలుపూరి వెంకన్నకు వారసత్వంగా వచ్చిన అమినాబాద్ శివారు సర్వే నంబర్ 2473లోని 18 గుంటల భూమిలో 16 గుంటలను చిలుపూరి ప్రమీల ప్రభుత్వ పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. మిగిలిన రెండు గుంటల భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి, రోడ్డు స్థలమంటూ గొడవకు దిగడమే కాకుండా గడ్డివామును తగులబెట్టారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న తెలంగాణ పంచాయతీరాజ్ మాజీ ట్రైబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ ప్రమాదం వెనుక పాత కక్షలు ఉన్నాయా లేదా ఇతర కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు సమగ్ర విచారణ జరిపి నిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలుపూరి దయాకర్, సిహెచ్ అభి, తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో బుధవారం చేగురి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్' సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్, మండల పార్టీ ముఖ్య నాయకులు బుర్రి మంజుల, సంకినేని ఎల్లస్వామి, తాళ్లపెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేతకుల మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓజస్ ఆసుపత్రిలో పరామర్శించి 11000 ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్




**రాయపర్తి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన లేతకుల మహేందర్ రెడ్డి భార్య లేతకుల దేవి అనారోగ్యంతో హన్మకొండ ఓజాస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారి వైద్య ఖర్చుల నిమ్మిత్తం ఎస్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 11,000 రూపాయలు సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు

## నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన సర్పంచ్

- సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**వెంకటాపురం, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) :** తరచూ ఓవర్ లోడ్ విద్యుత్ సమస్యతో వాడగూడెం గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండడంతో సర్పంచ్ మడే భీమేశ్వరి విషయాన్ని విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. పీ.ఎం జేజియుఏ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆ గ్రామానికి విద్యుత్ శాఖ అధికారులు కొత్తగా రెండు 25 కేవీఏ సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వాడగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను బుధవారం సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో సర్పంచ్ మడే భీమేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఉన్న విద్యుత్ సమస్యలను సర్పంచ్ ఏడిఈ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఏడీఈ ఉమారావు మాట్లాడుతూ..వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎక్కడైతే ఓవర్ లోడ్ సమస్య ఉంటుందో అక్కడ అదనంగా కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని,సర్పంచ్ మా దృష్టికి తీసుకొచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం విద్యుత్ శాఖ ఏఎల్ఎం పాషా,వార్డు మెంబర్లు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంట భూమి లేని నిరుపేదలకు ఎకరం భూమి ఇవ్వాలి

మోతే లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి డిమాండ్



**హసన్‌పర్తి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) :** దేశ సంపదను సృష్టిస్తున్న శ్రామిక వర్గం రోజురోజుకు నిరుపేదలుగా మారుతుండగా, కొందరు మాత్రమే అపార సంపదను కూడబెట్టుకుంటున్నారని బికేఎంయు జాతీయ నాయకుడు మోతే లింగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పాలక వర్గాల దోపిడీ విధానాల ఫలితమేనని ఆయన విమర్శించారు. హసన్‌పర్తి మండలం ముచ్చెర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన సిపిఐ సామూహిక విరాళాల సేకరణ కార్యక్రమంలో మోతే లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి మాట్లాడారు. గుంట భూమి కూడా లేని దళిత, బహుజన నిరుపేద వ్యవసాయ కూలీల ప్రతి కుటుంబానికి ఒక ఎకరం భూమి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పాలకుల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, సరళీకరణ విధానాల వల్ల ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడులు తగ్గి, జాతీయ సంపద కొద్దిమంది గుత్తాధిపతుల చేతుల్లోకి వెళ్లిపోతుందని విమర్శించారు.

ఈ విధానాలు మారకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. దేశం ఆకలి సూచికలో దిగువ స్థానంలో ఉందని, ఇంకా కోట్లాది మంది పేదరిక రేఖకు దిగువన ఉండి ఉచిత రేషన్‌పై ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న అప్పులు భారీగా పెరిగి ప్రజలపై పన్నుల రూపంలో భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ఇల్లు, వ్యవసాయ ఆదాయం రెట్టింపు, ప్రతి సంవత్సరం లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీలు అమలు కాలేదని, అవి ఎన్నికల వాగ్దానాలుగానే మిగిలిపోయాయని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో కొంత మాత్రమే అమలు చేసి మిగతావాటిని విస్మరిస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మాదాసి బాబు, గోపు బుచ్చిరెడ్డి, నేదునూరి రామచందర్, వీసం రాజిరెడ్డి, సల్ల రవీందర్ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, వీసం ఇందిరమ్మ, సూరా రమేష్, కంచనకుంట్ల సుధాకర్ రెడ్డి, శేషాచలం హార్దిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం





- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- అర్హులందరికీ పథకాల ప్రయోజనం
- ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) :** ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు తెలిపారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని శిక్షణ కేంద్రంలో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 1, 2, 55, 56, 65, 66 విభాగాలు మరియు హసన్‌పర్తి ప్రాంతానికి చెందిన మొత్తం 76 మంది లబ్ధిదారులకు రూ.76 లక్షల 8 వేల 816 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో కుమార్తెల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి భారాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ప్రయోజనం చేరేలా ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సికెయం ఆసుపత్రిలో ఘనంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ





**వరంగల్, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం కుటుంబానికి పునాది అని పేర్కొన్నారు. తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవం ఎంతో అవసరమని వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే తల్లి-శిశు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలోని ఓపీ విభాగం మరియు ఇతర వార్డులను సందర్శించారు. గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అక్కడ చికిత్స పొందుతున్న మహిళలతో మాట్లాడి సేవల నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు మరియు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఎస్ సి కమ్యూనిటీ హాల్ కలగానే మిగిలింది

- ఏండ్లుగా స్లాబ్ దశలోనే నిలిచిపోయిన నిర్మాణం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన భవనం

**ఏటూర్ నాగారం ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలో నిర్మించాల్సిన అంబేద్కర్ ఎస్ సి.కమ్యూనిటీ హాల్ పనులు సంవత్సరాలుగా పూర్తి కాకుండా కలగానే మిగిలిపోయాయి. దళితుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రారంభించిన ఈ భవనం, స్లాబ్ దశలోనే నిలిచిపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో, ఈ కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో భవనం పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ముఖ్యంగా పేకాట రాయుళ్లు ఈ ప్రదేశాన్ని అడ్డాగా ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దళితుల అభివృద్ధి కోసం నిర్మించిన ఈ కమ్యూనిటీ హాల్‌ను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పనులు మధ్యలో వదిలివేయడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## డిహెచ్ పిఎస్ మహాసభలను విజయవంతం చేయండి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పిఎస్ రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఎల్కతుర్తి మండలంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.హెచ్.పి.ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చిన 76 సంవత్సరాలు గడిచిన దళితులు ఇంకా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బడ్జెట్‌లో దళితులకు 20% నిధులు కేటాయించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో సూచించినప్పటికీ అమలులో లోపాలు ఉన్నాయని అన్నారు. దళితులకు కేటాయించాల్సిన నిధులు ఇతర శాఖలకు మళ్ళిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్సి ఎస్టి సబ్ ప్లాన్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇల్లు లేని దళితులకు ఇందిరమ్మ ఇళ్లలో 50% వాటా పారదర్శకంగా కల్పించాలని కోరారు. ఏప్రిల్ 17-18 తేదీలలో వరంగల్ లో జరిగే డిహెచ్ పిఎస్ రెండవ రాష్ట్ర మహాసభలకు హనుమకొండ జిల్లా గ్రామ మండల స్థాయి నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మర్రి శ్రీనివాస్, శనిగరపు రాజుకుమార్, తండ మొండయ్య, ప్రకాష్ రాజు, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం జగన్నాధపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు నిలిచిందని గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముష్కే శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన 26500 రూపాయల విలువైన చెక్కు లబ్ధిదారులైన పంజాల రాణి కి బుధవారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెండ్యాల కుమారస్వామి, ఆరేపల్లి సమ్మయ్య, ఆరేపల్లి చిరంజీవి, మాజీ ఉపసర్పంచులు ఆరేపల్లి సమ్మయ్య, ఆరేపల్లి రమేష్, మాజీ వార్డు సభ్యులు పెండ్యాల భాస్కర్, పెండ్యాల సామెల్, బండి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల మధు, గూటం శ్రీనివాస్ రెడ్డి, జిఎస్ రెడ్డి, మాటూరి శ్రీనివాస్, శివరాత్రి మల్లయ్య, ఆరేపల్లి ఎల్లయ్య, కింసారపు సంపత్, పెండ్యాల పౌలు, ఆరెపల్లి కళ్యాణ్, ఎస్ డి.హుస్సేన్, ఎస్ డి.కరీం, మేకల రాజు, హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయకులు పంజాల అభిలాష్, పెండ్యాల రాజేష్, పంజాల అజయ్, కస్తూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్త

- మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** రాయపర్తి గ్రామంను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ గారి సయేంద్ర బిక్షపతి అన్నారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 9వ వార్డులో సిసి రోడ్డు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మే రకు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలు అందరం కలిసి కట్టుగా కృషి చేసినట్లయితే గ్రామాన్ని అభివృ ది చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్, ఉపసర్పంచ్ మచ్చ రమేష్,వార్డు సభ్యులు నూనె అనిల్ పిరని రాజబాబు, గారే కళ్యాణి విష్ణు, కుంట రాజు, కుంట రాంబాబు,కాంగ్రెస్ నాయకులు కోతి వీరన్న,మల్యాల నర్సింహామూర్తి,శంకర్, గణేష్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు నిర్వహించడం వలన విద్యార్థులకు ప్రతిభను వెలికి తీయవచ్చు

ఉమ్మడి పరీక్షల కార్యదర్శి గారే కృష్ణమూర్తి

**రాయపర్తి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** జిల్లా విద్యాశాఖ అధికారి వరంగల్ బి రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు నేటి నుండి18/04/2027 వరకు నిర్వహించబడుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ -2 (ఎస్ .ఎం -2)పరీక్షల పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి వరంగల్ గారే.కృష్ణమూర్తి రాయపర్తి మండలంలోని కె జి బి వి తిరుమలయ పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలయ పల్లి మరియు పీఎం శ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొండూరు లను సందర్శించారు. ఈ విద్యా సంవత్సరము 2025-26 నిర్వహించబడుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ -2 1వ,తరగతి నుండి 9వ తరగతి పరీక్షలను పర్యవేక్షిస్తూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా పరీక్షలకు హాజరై పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షలు రాయడం వలన విద్యార్థుల ప్రతిభను వెలికి తీయవచ్చు నని విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు రాయడంతో ఆత్మస్థైర్యం,రాతనైపులను పెరపొందించుకోవచ్చు అన్నారు. ఇట్టి పరీక్షలను ప్రభుత్వం ఇచ్చినటువంటి షెడ్యూల్ కనుగుణంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని ప్రధానో పాధ్యాయు లను ఉపాధ్యాయులను కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సబ్జెక్ట్ వారి ఉపాధ్యాయులకు పరీక్షలు అయిపోగానే విద్యార్థులు రాసినటువంటి జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన వేసవి సెలవుల కంటే ముందే అన్ని జవాబు పత్రాలు మూల్యాంకనం చేసి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రగతి పత్రాలు అందజేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత జడ్.పి. హెచ్.ఎస్ తిరుమలాయపల్లి ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి పీఎం శ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొండూరు ప్రధానోపాధ్యాయురాలు ఏ పద్మలత నరసింహులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరం

మోత్కూర్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11 మరియు 12వ వార్డుల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక



మాతా-శిశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమా నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మాతా-శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వార్డ్ కౌన్సిలర్ కారాపోతుల వెంకన్న, మెంట రమణలతో కలిసి శిబిరంలో పాల్గొని వైద్య సేవలను పర్యవేక్షించారు. శిబిరంలో డాక్టర్ హేమంత్ గర్భిణీలు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పోషకాహారం, శుభ్రత, టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరం ద్వారా పలువురు మహిళలు ఉచిత వైద్య సేవలు పొందారు.

## మున్సిపల్ కార్మికులకు లస్సి బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ

ఆలేరు, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో గత కొద్దిరోజులు ఆలేరు పట్టణ మెయిన్ రోడ్డు ను శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఎండ వేడిమి దృష్టి లో పెట్టుకొని ఐఎన్టీయూసీ జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ బుధవారం లస్సీ బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చైర్మన్ బాలమణి భాస్కర్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు కౌన్సిలర్లు ఇటీవలే స్లీపింగ్ మిషన్ మునుగోలుకు నిర్ణయించడం సంతోషకరమైన విషయం అన్నారు. వీలైనంత త్వరగా అట్టి మిషన్ అందుబాటులోకి తేవాలని కార్మికుల పక్షాన కోరారు. ఆలేరు పట్టణ దినదిన అభివృద్ధి అభివృద్ధి చెందుతుంద న్నారు. మున్సిపల్ కు స్వీపింగ్ మిషన్ అవసరం ఉందని గుర్తించి అట్టి మిషన్ కొనుగోలు చేస్తున్న ఆలేరు పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన మున్సిపల్ కౌన్సిలర్ సరిత మల్లేష్

ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని పదో వార్డులో



జంగిటి శ్రీధర్ మహాలక్ష్మి దంపతులు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్ హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఎజాస్, పిఎసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్ వానరాశి మరియమ్మ మార్క్, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, జట్ట నీరజ సిద్ధులు, జ్ఞానేందర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన పన్నీరు నర్సింలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో బుధవారం 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, సీనియర్ నాయకులు అఖిల్, ఉపేందర్ ,నరసింహులు, మత్తయ్య ,నర్సింలు, బాలరాజు ,నర్సింగరావు, లక్ష్మీనారాయణ, నరేష్, భాస్కర్ ,బిక్షపతి ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# పార్లమెంటు అసెంబ్లీలో పొగ బాంబుల నిరసన

**కార్మిక వర్గానికి వర్గ చైతన్యాన్ని అందించింది**

**గడ్డం నాగరాజు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఆలేరు లో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాట ప్రతిజ్ఞ**

ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:
బ్రిటీష్ పాలకులు తెచ్చిన ట్రేడ్ డిస్ప్యూట్స్ బిల్లు వల్ల కార్మిక వర్గానికి నష్టకరమని భావించి పెద్ద ఎత్తున రిబ్లికన్ సోషలిస్టు ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులను సంఘటిత పరిచి పోరాటాలను నిర్వహించిందని కానీ,బ్రిటీష్ వాడు ఏమాత్రం పరిగ ణనలోకి తీసుకోకుండా చెవులుండీ వినకుండా, కళ్లుండీ చూడకుండా మొండిగా వ్యహరించడంతో 1919 లో కామ్రేడ్స్ భత్కేశ్వర్ దత్, భగత్ సింగ్ లు చెవిటి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా పార్లమెంట్ అసెంబ్లీ లో ప్రాణ హాని తలపెట్టని పొగ బాంబులను విసిరి నిరసన తెలిపారని,ఆ ఘటన ఆనాడు కార్మిక వర్గానికి,దేశ ప్రజలకు వర్గ చైతన్యాన్ని నింపిందని దాంతో దేశంలో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం తెచ్చిన ట్రేడ్ డిస్ప్యూట్స్ బిల్లు లాగానే నేడు బీ జే పీ మోడీ ప్రభుత్వం 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తెచ్చి అమలుకు పూనుకున్నదని కార్మికులకు తీరని అన్యాయానికి ఒడిగడుతుందని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు విమర్శించారు.

ఆలేరు లో ఏప్రిల్ 8,1919 లో భత్కేశ్వర్ దత్,భగత్ సింగ్ లు పార్లమెంట్ అసెంబ్లీ హాల్ లో పొగ



బాంబులు వేసి నిరసన తెలిపిన ఏప్రిల్ 8 ని 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాడతామని ప్రతిజ్ఞ దినం పాటించి బీ జే పీ మోడీ ప్రభుత్వంపై నల్ల జెండాలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, కేమిడి ఉప్పలయ్య,బేజాడి కుమార్, మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య,గడ్డం మంకయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి, వంగాల నర్సింహారెడ్డి, వంగాల నర్సింహారెడ్డి,సుంచు రాములు,ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అడిగిన వెంటనే ఆపద్బాంధవుడు అయ్యాడు

### పెద్ద బావి (చకంపల్లి) గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు

ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:
గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను ఇటీవల కోరడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారు లతో మాట్లాడి గ్రామానికి వడ్ల కొనుగోలు కేంద్రం అడిగిన వెంటనే ఆపద్బాంధవుడు లాగా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పెద్ద బావి (చాకంపల్లి )గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు కోరారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాకంపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడినటు వంటి గ్రామపంచాయతీ కి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. గతంలో మాటూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఉండేదని రైతులు తమ పండించిన ధాన్యమును ఇతర గ్రామాలకు తీసుకెళ్లి అమ్ముకోవడం చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం అలాగే కొంతమంది ప్రైవేటు వ్యాపారస్తులను అమ్ముకోవడంతో రైతులు మోసపోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యేని అడగగా వెంటనే మంజూరు చేశారన్నారు.



మాది చిన్న గ్రామపంచాయతీ అయినా పూర్తిగా రైతులే ఉంటారు కాబట్టి గ్రామ అభివృద్ధి కొరకు ముందు ముందు ప్రభుత్వం సహకరించాలని కోరారు.

## కోదాడలో విధులు బహిష్కరించి ఆందోళన చేసిన న్యాయవాదులు

### దుండగులను కఠినంగా శిక్షించాలి

కోదాడ టౌన్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):
ఏపీలో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య హత్యను



నిరసిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని న్యాయవాది కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార అసోసియే షన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వర రావు, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు నాగార్జున, సుధాకర్ రెడ్డి, రంగారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, హేమలత, రంజాన్ పాషా, నాగుల్ పాషా,హనుమంతరావు, పెద్దబ్బాయి, అబ్దుల్ రహీం,ఉయ్యాల నరసయ్య, రియాజ్, తాటి మురళి, రమేష్ బాబు, శరత్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం

### కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ

హుజూర్ నగర్ ఏప్రిల్ 08 ( ప్రజా జ్యోతి):
క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం అని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయ ఆవరణలో క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ అభియాన్ చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో 5 వార్డు కౌన్సిలర్లు యరగాని సుష్మ మురళి, ఆరో వార్డు కౌన్సిలర్ శీలం నాగమణి శ్రీనివాస్, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్,మాధవరెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ శివ, ఆరోగ్య



కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, బండారు కవిత గండు ప్రశాంతి, ,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్యం నెరవేర్చేందుకు అంగన్వాడీలు కృషి చేయాలి..!: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 08,( ప్రజాజ్యోతి ):
అంగన్వాడీ కేంద్రాలు అక్షరాభ్యాసం నేర్పించే విద్యాలయా లుగా ఉండాలని, అంగన్వాడీలు లక్ష్యాన్ని నెరవేర్చవెందుకు



పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు యూనిఫామ్ లు అందజేయడంతో పాటు, సెల్ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసాలు చేయించడంతోపాటు లబ్ధిదారులైన గర్భిణీలు బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులు, మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు, ఎన్ హెచ్ టి ఎస్, మరియు పోషణ ట్రాకర్ యాప్ లలో పొందుపరచుట కొరకు సెల్ఫోన్లను టీచర్లకు అందించడం




జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అంగన్వాడీలు నెరవేర్చాలని కోరారు. అంగన్వాడీలకు ఏ సమస్య వచ్చిన తాను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సిడిపిఓ రేఖల మమత, దామరచర్ల సిడిపిఓ ఎన్. చంద్రకళ,సెక్టార్ సూపర్వైజర్లు బి.రాధిక, ఎం.నాగమణి,ఎం డి నజీమా బేగం, వాణి, హేమా దేవి, పద్మ, నిహారిక,టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, ఇంద్రపల్లి సైదమ్మ, ప్రమీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ వైర్లను వెంటనే సరిచేయాలి: బొల్లు యాదగిరి

మోత్కూర్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ వైర్లను తక్షణమే సరిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలోని పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తప్పగూడెం నుండి రాగిబావి గ్రామానికి వెళ్లే మార్గం పక్కన అలాగే



రాగిబావి నుండి ముషీపట్ల గ్రామానికి వెళ్లే దారిలో మనుషులకు తాకే విధంగా ప్రమాదకరంగా ఉన్న కరెంట్ వైర్లు ప్రజలకు ముప్పుగా మారాయని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వాటిని సరిచేయాలని, లేకపోతే జరిగే ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదే విధంగా గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని, అన్ని వార్డుల్లో మురికి కాల్వలు ఏర్పాటు చేయాలని, ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం వివక్ష లేకుండా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

తుంగతుర్తి, ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి):
తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దుగ్యాల రవీందర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో



ఉద్యమకారులు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయిందని, అయినప్పటికీ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎనలేని ఉద్యమాలు, పోరాటాలు చేశారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే అదే గతి పడుతుంద న్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, ప్రాణాలర్పించిన వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు, నెలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు షేక్.జానీ, బానోతు భగవాన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజ నిజాలు తెలియకుండా దూషించి నందుకు కేసు నమోదు చేయాలి

### ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ కి వినతి అందజేత

ఆలేరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:
కాంగ్రెస్ నాయకులపై సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూప్ లలో



అనుచిత వ్యాఖ్యలు ఇష్టానుసారంగా నిజ నిజాలు తెలియకుండా దూషించినందుకు పదో వార్డుకు చెందిన జమల్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నామని ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్ ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ కి బుధవారం ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేసేముందు ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, నీరజ సిద్ధులు, మరియమ్మ మార్క్, ఆరో వార్డు అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, రమేష్ ,మహేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలి





**మెండోరా: ఏప్రిల్/08 (ప్రజా జ్యోతి)** సంప్రదాయ పంటలతో పాటు అధిక లాభాలు ఇచ్చే ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలని బాల్కొండ డివిజన్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ సూచించారు. బుధవారం మెండోరా మండలం వెల్గటూర్ గ్రామ పంచాయతీ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక రైతులకు ఆయిల్ పామ్ సాగు, ప్రభుత్వ సబ్సిడీలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై నాణ్యమైన మొక్కలు, డ్రిప్ సాగు పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. పంట నాటిన తర్వాత నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరాకు రూ.4,200 చొప్పున అంతర పంట మరియు నిర్వహణ ఖర్చుల కోసం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వివరించారు. అలాగే ఆయిల్ పామ్ పంట ద్వారా దీర్ఘకాలంలో స్థిరమైన ఆదాయం పొందవచ్చని, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటగా ఇది మారుతోందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రియూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

### తాసిల్దార్ కార్యాలయంలో

# సమావేశం రెవెన్యూ దరఖాస్తులపై దృష్టి





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ పాలన అధికారులతో ముఖ్య సమావేశ నిర్వహించడమైనది ఈ సమావేశానికి ఎమ్మార్వో బాలయ్య అధ్యక్షతన వహించారు. సమావేశంలో భూభారతి ఇరిగేషన్ సైన్స్ కల్యాణ లక్ష్మి వంటి పథకాలపై చర్చ జరిగింది అలాగే 12 10 2020 నుండి 10 11 2020 వరకు రెవెన్యూ సర్వీసులు సాదా బైనమా ద్వారా వచ్చిన మొత్తం 936 దరఖాస్తులను పరిశీలించి వీటిపై త్వరగా నివేదిక సమర్పించాలని ఎమ్మార్వో బాలయ్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీటీ శైలజమేడం. గిల్దవరి గంగ ప్రసాద్ సర్వేర్ రంజిత్ సంబంధిత అధికారులను ఆలస్యం చేయకుండా పరిశీలించి నివేదిక అందించాలని కోరడమైనది

### రైతులకు మద్దతు..

# కొనుగోలు ప్రక్రియకు శ్రీకారం



**మెండోరా:ఏప్రిల్ /08 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల కేంద్రంలోని సావెల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, మెండోరా గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో పంటను కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో త్వరితగతిన డబ్బులు జమ చేయాలని అధికారులను సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్క్‌ఫెడ్ ద్వారా తమ మొక్కజొన్నను విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధికారి అబ్దుల్ భారిక్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సంధ్యరేఖ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నారం గ్రామంలో ఉచితపశువు టీకాల కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ గుండా సుజాత



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 8** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నియంత్రణ కార్యక్రమం నేషనల్ అనిమల్ డిసీజెస్ ప్రోగ్రాం లో భాగంగా గాలి కుంట వ్యాధి ( ఎఫ్ ఎం డి ) ఫుడ్ అండ్ మౌత్ బిసి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుండా సుజాత శ్రీ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రైతు తమ పశువుల గొర్రెలు మేకలు ఉచిత టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు పశు వులకు ట్యాగింగ్ చేయించుకుని ఓటీపీ ద్వారా వివరాలు అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అధికారి డాక్టర్ గంగ ప్రసాద్ భూపతిరెడ్డి పల్లె రాజేందర్ సిబ్బంది రాజు తిరుపతి బాల గంగారావు సుజాత పోశెట్టి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రెండు రోజుల్లో కొనసాగుతుందని ఇప్పటివరకే 350 పశువులకు టీకాలు వేయించామని ఆయన అన్నారు

### గ్రీన్కో ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# గురుకుల పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

– జిల్లాకలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా అందజేత



**నాగిరెడ్డి పేట్(ఎల్లారెడ్డి ),ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ గిరిజన గురుకుల పాఠశాలకు గ్రీన్కో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా కంప్యూటర్ల వితరణ చేసారు. గత సంవత్సరంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు పాఠశాలలో వర్షపు నీరు వచ్చి చేరడంతో పాఠశాలలోని కంప్యూటర్లు ల్యాబ్ పూర్తిగా నీటమునిగి పాడవడంతో విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారింది. దింతో పాఠశాల ప్రిన్సిపాల్ అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దృష్టికి తీసుకువెళ్లగా, కలెక్టర్ చొరవతో తక్షణ సాయం కింద గ్రీన్కో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రిన్సిపాల్ కు కంప్యూటర్లు వితరణ చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులకు, అలాగే ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాఠశాల తరఫున ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# శాబ్దిపూర్ పల్లె దవాఖానలో విహెచ్ఎన్ఎస్‌డి కార్యక్రమం

– వైద్య సేవలపై కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమీక్ష





**కామారెడ్డి రూరల్ 8 ఏప్రిల్ ప్రజా జ్యోతి** "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి పరిధిలోని శాబ్దిపూర్ పల్లె దవాఖానలో గ్రామ ఆరోగ్య, పోషణ, పారిశుధ్య దినోత్సవం (వి.హెచ్.ఎన్.ఎస్.డి) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్వయంగా సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న ప్రాథమిక వైద్య సేవల నాణ్యత, అమలు విధానం, సిబ్బంది పనితీరుపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానలో అందిస్తున్న సేవలపై వైద్యాధికారిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందుతున్న సేవలు, పోషకాహార పథకాల అమలు, రక్తహీనత సమస్యపై తీసుకుంటున్న చర్యల గురించి సమీక్షించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే క్రమంలో కలెక్టర్ సమక్షంలోనే ఒక గర్భిణీకి హెమోగ్లోబిన్ పరీక్ష నిర్వహింపజేశారు. అలాగే షుగర్ పరీక్షల కోసం ఉపయోగించే కిట్లను పరిశీలించి, అవి సరిపడా అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గర్భిణీ స్త్రీల నమోదును పూర్తిస్థాయిలో నిర్వహించడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీకి సమయానుకూలంగా వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందేలా చూడాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని ఆదేశించారు. అలాగే పుట్టిన పిల్లలకు సమయానికి టీకాలు అందించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. పోషణ లోపం, సీజనల్ వ్యాధులు, క్షయ (టి.బి), కుష్ఠు వంటి దీర్ఘకాలిక వ్యాధులపై గ్రామస్థులకు అవగాహన కల్పించడం చాలా అవసరమని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో గ్రామ సర్పంచ్, రేకులపల్లి పద్మ హెల్త్ కమిటీ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి గ్రామస్థులకు చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రతి ఇంటికి చేరుకుని ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు మరింత బలోపేతం కావాలంటే పల్లె దవాఖానల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల వైద్య సిబ్బంది ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకొని సేవలను సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఆరోగ్య సంబంధిత పథకాల అమలులో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. రవీందర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, మెడికల్ ఆఫీసర్, డీపీఓ పద్మజ, స్థానిక సర్పంచ్, రేకులపల్లి పద్మ మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీల

# సంఖ్య గణనీయంగా పెంచాలి

– ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వచ్చే కూలీల సంఖ్యను గణనీయంగా పెంచాల్సిన ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వదలపర్తి గ్రామంలో ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ ఉదయం పూట తొందరగా పనులకు రావాలని, నిబంధనల ప్రకారం పని చేసిన వారికి పని మొత్తానికి కూలీ డబ్బులు ఇవ్వడం జరుగుతుందని, గ్రామస్థాయిలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లదే అని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గ్రామాల్లో నూతన పనులను గుర్తించి, గ్రామా పంచాయితీల తీర్మానం చేయాలనీ, ఆ తీర్మానాన్ని ఉపాధి హామీ కార్యాలయంలో సమర్పించి వర్క్ ఐడిలు పొందాలని కోరారు.

### ధర్పల్లిలో నిర్మిస్తున్న ఆసుపత్రి

# పనులు తొందరగా పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ధర్పల్లి: ఏప్రిల్/ 7 ( ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని సందర్శించి తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్పల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముపై పడకల ఆసుపత్రి గా ఉండే దానిని ఇప్పుడు వంద పడకల ఆసుపత్రికి పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్డేట్ చేసిన విషయం మీకు తెలిసింది బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంఆర్ఓ శాంత, ఆర్ఐ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చిన్న మల్లారెడ్డి గ్రామంలో

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కామారెడ్డి రూరల్ 8 ఏప్రిల్ ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మీరాజు హాజరై కేంద్రాన్ని ప్రారంభించి, రైతులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని తమ పంటను న్యాయమైన మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ స్వప్న లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు కస్తూరి నర్సింహులు, గోపాల్ కృష్ణ, ప్రవీణ్, స్వామి, చందు, భార్గవి పాల్గొన్నారు. అలాగే మహిళా సంఘం అధ్యక్షురాలు, వీవోలు, మాజీ సర్పంచ్ రామ గౌడ్, కుమ్మరి సిద్ధ రాములు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు నేరుగా తమ ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశాన్ని కల్పించడం ద్వారా రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు. కేంద్రం ప్రారంభంతో గ్రామ రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

### జాతీయ స్థాయి

# టచ్ రగ్బీ క్రీడా పోటీలకు ఎంపిక




**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని యుక్తేశ్వరి జాతీయస్థాయి టచ్ రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఎస్ఓ గీతా తెలిపారు. గత నెల మార్చి 27 తేదీన హైదరాబాద్ లోన్ సరూర్ నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి టచ్ రగ్బీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ నెల 10,11 తేదీల్లో జమ్ముకశ్మీర్ లోని శ్రీనగర్ లో జరిగే జాతీయ స్థాయి టచ్ రగ్బీ పోటీల్లో పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న శ్రవంతికి అలాగే జాతీయ స్థాయికి ఎంపికైన యుక్తేశ్వరిను పాఠశాల ఎస్ఓ తో పాటు పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. జాతీయ స్థాయిలోనూ అత్యుత్మ ప్రతిభను కనబరిచి పాఠశాలకు పేరు ప్రతిష్టను తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఇస్రోజీవాడి ప్రభుత్వ

# పాఠశాలలో బడిబాట కార్యక్రమం



**కామారెడ్డి రూరల్ 8ఏప్రిల్ ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంపొందించడం, ప్రతి చిన్నారికి విద్యను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి చేరుకుని చదువు ప్రాముఖ్యతను తెలియజేయడం, పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి వారిని విద్యాబాట పట్టించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా చేపట్టబడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రతి బాలబాలికకు విద్య హక్కు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, నాణ్యమైన బోధనతో పిల్లలు మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చు" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తును బలపరచాలని సూచించారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయులు రంజిత, మౌనిక, జ్యోతి మరియు ఇతర సిబ్బంది గ్రామ వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. "చదువు మన హక్కు", "ప్రతి పిల్లవాడూ పాఠశాలకు" వంటి నినాదాలతో గ్రామ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. చిన్నారులు కూడా ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని తమ స్నేహితులను పాఠశాలకు రమ్మని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్య వంటి సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల సంపూర్ణాభివృద్ధి కోసం పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠ్యేతర కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి కూడా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ తమ పిల్లలను నిరంతరం పాఠశాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామంలో విద్యపై మరింత చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న మెగా రక్తదాన శిబిరం

– సామాజిక సేవతో మహనీయులను స్మరించుకుందాం



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 08. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సహకారంతో,రెడ్ క్రాస్ సొసైటీ, యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థల సహకారంతో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 వ తేదీ మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి 200 మంది రక్తదాతలకు హెల్మెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. మహనీయుల జయంతులు స్ఫూర్తిదాయకంగా సామాజిక సేవలో భాగస్వాములుగా నిలవాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అంబేద్కర్ కు నివాళు లు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కుస్మ వెంకన్న,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

# పుస్తకాలతో స్నేహం.. 'కంటికి' క్షేమం!

– డిజిటల్ పరికరాలతో కంటికి ముప్పు – కంటి వైద్య నిపుణులు డాక్టర్ రవళి



నర్సాపూర్, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) నేటి యువత స్మార్ట్‌ఫోన్లు, టీవీల వంటి డిజిటల్ పరికరాలకు బానిసలై తమ అమూల్యమైన కంటి చూపును పోగొట్టుకుంటున్నారని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రవళి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొబైల్ స్క్రీన్ల నుంచి వెలువడే తీవ్రమైన కాంతి కంటిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, విద్యార్థులు డిజిటల్ పరికరాల వాడకాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ప్రాధాన్యం ఇవ్వాలని వైద్య నిపుణులు సూచించారు. చూపు మందగించడం, కళ్లు అలసిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం వైద్య బృందం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలను వివరించారు. శిబిరంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.సురేష్ కుమార్, అధ్యాపకులు మహేందర్ రెడ్డి, రాజు, వాలంటీర్లు కళ్యాణ్, కార్తీక్, శ్రీకాంత్, పూజిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడి రైతులు జీవామృతం తయారీ తెలుసుకోవాలి

– వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున – రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవామృతం



తొగుట, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): పాడి రైతులు జీవామృతం తయారు చేసుకోవడం వల్ల రసాయనిక ఎరువుల కు ప్రత్యామ్నాయంగా ఇది ఉపయోగపడుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున పాడి రైతులకు సూచించారు. తొగుట మండలం బండారుపల్లి గ్రామంలో పాడి రైతులకు జీవామృతం తయారి విధానం పైన బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు ఉన్న ప్రతి రైతు జీవామృతం తయారీ తెలుసుకోవాలని, రైతులు వ్యవసాయంలో కేవలం రసాయన ఎరువుల పైన ఆధారపడకుండా పశువులు ఉన్న రైతులు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వినియోగించి రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించాలని తెలిపారు. రైతులు ఘన జీవా మృతాన్ని అనుకూలమైన ఎండాకాలంలో తయారు చేసుకోవాలని, భూసారం పెంపుదలలో పశువుల ఎరువు, వర్మీ కంపోస్టులకు ఇది చక్కని ప్రత్యామ్నాయమని, దీనిని ఎకరానికి ఏటా 400 కిలోలు వేస్తే సరిపోతుందన్నారు. ఘన జీవామృతాన్ని దుక్కిలో వేసుకోవడంతోపాటు నిల్వ చేసుకొని కొద్ది నెలల తర్వాత కూడా అవసరాన్ని బట్టి పంటలకు వేసుకోవచ్చన్నారు. వానాకాలం కోసం ప్రస్తుతం ఘన జీవామృతాన్ని తయారు చేసుకోవడం మంచిదని తెలిపారు.

**ఘనజీవామృతం తయారీ విధానం**

ఘన జీవామృతానికి వారం రోజులు సేకరించిన వంద కిలోల పశువుల పేడ, 5 లీటర్ల పశువుల మూత్రం, 2 కిలోల ద్విదళ పప్పుల పిండి, 2 కిలోల బెల్లం, పిడికెడు పుట్టమట్టి గాని, రసాయనాలు తగలని పొలం గట్టు మన్ను సిద్ధం చేసుకోవాలన్నారు. తయారు చేసిన వాటిని చెట్టు నీడలో లేదా షెడ్డులో వేసి చేతితో బాగా కలిపి, 10 రోజులు ఆరబెడితే ఘన జీవామృతం సిద్ధమవుతుందన్నారు. తయారు చేసిన వారం రోజుల్లో పొలంలో వెదజల్లి, దుక్కి దున్నుకోవచ్చారు. నిల్వ చేసుకొని తదనంతరం వాడుకోవాలనుకుంటే దినుసులన్నీ కలిపిన వెంటనే గుండ్రటి ఉండలుగా చేసి నీడలో ఆరబెట్టుకోవాలని, ఆ ఉండలను గోనె సంచులలో నిల్వ ఉంచుకోవాల న్నారు. తదుపరి సీజన్లో అవసరమైనప్పుడు ఉండలను పొడిగా చేసుకొని పొలంలో వెదజల్లుకోవాలన్నారు. ఘన జీవామృతాన్ని ఎకరానికి దుక్కిలో కనీసం 400 కిలోలు వేసుకోవాలని, దానితో పాటుగా ఎకరానికి కనీసం మరో 200 కిలోలు వేసుకోగలిగితే మంచి ఫలితం ఉంటుందన్నారు. పంటలకు పోషకాల లోపం లేకుండా మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల వెంకట్ స్వామి రైతులు పాల్గొన్నారు.

## గర్భిణులకు ప్రభుత్వ
# ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు

– కలెక్టర్ హైమావతి




సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 08 , (ప్రజాజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ మాతా-శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి తెలిపారు. గర్భిణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సేఫ్ మదర్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఏప్రిల్ 6 నుండి 11 వరకు హెల్త్ వీక్‌గా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తల్లి-శిశువుల ఆరోగ్యం కాపాడడం ప్రధాన లక్ష్యమన్నారు. గర్భిణులు వైద్యుల సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవడం, నిరంతర పరీక్షలు చేయించుకోవడం అవసరమని చెప్పారు. కుటుంబ సభ్యుల సహకారం కూడా ముఖ్యమన్నారు. అనంతరం ఆసుపత్రిలో డిప్రెషన్‌తో బాధపడుతున్న రోగిని పరామర్శించి, మానసిక ధైర్యంతో జీవితాన్ని ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ధనరాజ్, సైకియాట్రి విభాగం హెచ్‌వోడి డా. శాంతి, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బాబ్జి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. మహేందర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ కె హైమావతి




సిద్ధిపేట , ఏప్రిల్ 08 , (ప్రజాజ్యోతి) :యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్, రబీ సీజన్ వరి కొనుగోలు ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం ఉత్పత్తి వచ్చే అవకాశమున్నందున కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందిస్తూ ముందస్తు సమీక్ష సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తాలు తీసే యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్, తూకం యంత్రాలు, కార్మికులు వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని తెలిపారు. మార్కెట్ గోదాముల్లో ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలను విస్తరించాలని, అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగంలోకి తీసుకురావాలని డీఎం మార్కెటింగ్‌కు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా గోదాములకు తరలించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై శాఖ అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో డి. సివిల్ సప్లై తనూజ, డీఎం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే 'రీ' సర్వే

– ఆర్డీఓ రామక్రిష్ణ



నర్సాపూర్, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) క్షేత్రస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించి, రైతులకు పక్కాగా హక్కులు కల్పించడమే రీ-సర్వే లక్ష్యమని ఆర్డీవో రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లాపూర్‌లో నిర్వహించిన 'భూ భారతి' రీ-సర్వేను ఆయన ఏడీ (సర్వే) కృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యాధునిక సాంకేతికతతో చేస్తున్న ఈ సర్వే వల్ల సరిహద్దు తగాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు సహకరించాలని కోరారు. అటవీ సరిహద్దుల వివాదాలు తలెత్తకుండా ఆ శాఖ సిబ్బందితో కలిసి సంయుక్త సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, డీఐ రామరెడ్డి, అటవీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చిన్న కిస్టాపూర్ గ్రామ
# శివారులో అప్రమత్తంగా ఉండాలి

కొండపాక ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):- కుక్కునూరు పల్లి మండల పరిది లోని చిన్న కిస్టాపూర్ గ్రామ శివారు బంధం చెరువు వద్ద రాత్రి గుర్తు తెలియని జంతువు ఒక దూడను చంపి తినడం జరిగింది. అటవీ శాఖ అధికారులు ఇది హైనా కావచ్చని అనుమానిస్తున్నారు. గ్రామంలోని రైతులు, పశువుల యజమానులు ముఖ్యంగా రాత్రి వేళల్లో బావుల దగ్గర, చెరువుల పరిసర ప్రాంతాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. పశువులను ఒంటరిగా విడిచిపెట్టకుండా చూసుకోవడం, రాత్రి వేళల్లో కాపలా ఏర్పాటు చేయడం మంచిది. అనుమానాస్పదంగా జంతువు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిబంధనల సవరణ

– తొగుట ఎంపిడిఓ నాగేశ్వర్



తొగుట, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వం నిబంధనలను సవరించినట్లు తొగుట ఎంపిడిఓ నాగేశ్వర్ తెలిపారు. లబ్ధిదారులకు చివరి విడత నిధులు త్వరగా అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, కొత్త నిబంధనల ప్రకారం ఇంటి స్లాబ్ పూర్తయి, బయటి వైపు ప్లాస్టరింగ్, సున్నం వేయడం, బయటి ప్రధాన తలుపు అమర్చినట్లయితే లబ్ధిదారుని ఇల్లు పూర్తయినట్లుగా పరిగణించ బడుతుందన్నారు. ఇంటి లోపల ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్, లోపలి తలుపులు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్ వంటి పనులు పూర్తి కాకపోయినా ఆ పనులను ఇంటి యజమాని ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత కూడా పూర్తి చేసుకోవచ్చన్నారు. చిన్న చిన్న పనుల వల్ల ఫోటోలు తీయడం లేదా నిధుల విడుదల ఆగకూడదని ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించిందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇండ్లను నిర్మించుకుని, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని పొంది నూతన ఇంటి గృహ ప్రవేశం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు కొంత మేర ఊరట లభించినట్లయింది.

## కొమరవెల్లిలో
# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం

– సర్పంచ్ పద్మ ఆంజనేయులు తక్షణ స్పందన



కొమరవెల్లి, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):- కొమరవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దేవస్థానం సమీపంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు తక్షణ చర్యలు తీసుకొని పరిష్కారం చూపించారు. దేవస్థానం అధికారులు సమస్యను పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆమె వెంటనే స్పందించారు. ఈ నేపథ్యంలో సిద్ధిపేట నుండి జెట్ మిషన్‌ను తెప్పించి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లను శుభ్రపరిచి సమస్యను పూర్తిగా పరిష్కరించారు. దీంతో అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు గొల్లపల్లి రాజమణి నాగరాజు, ఎక్కల దేవి మహేష్, ఇతర వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలి

– సిపిఎం పార్టీ డిమాండ్



కొమురవెల్లి, ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):- కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్మించిన రైల్వే స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైల్వే స్టేషన్ పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ, పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా ఇంకా ప్రారంభించకపోవడం దురదృష్టకరమన్నారు. అనేక పోరాటాల ఫలితంగా కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ నిర్మాణం సాధ్యమైందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మూడు గ్రామాల సర్పంచుల తీర్మాన పత్రాలను రైల్వే శాఖ ప్రాంతీయ మేనేజర్‌కు, అలాగే అప్పటి స్థానిక ఎంపీకి అందజేసినట్లు తెలిపారు. గత మల్లన్న జాతర సమయంలోనే స్టేషన్ ప్రారంభిస్తామని బిజెపి నాయకులు పలుమార్లు హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కొమురవెల్లి మల్లన్న జాతరకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తారని, ఈ రైల్వే స్టేషన్ ప్రారంభిస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని అన్నారు. కాబట్టి ఆలస్యం చేయకుండా వెంటనే కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్, మావో చేర్యాల, కొమురవెల్లి మండల కార్యదర్శులు బండకింద అరుణ్ కుమార్, తాడూరు రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, ఆముదాల రంజిత్ రెడ్డి, కానుగుల రాజు, తుప్పతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు



మర్కూక్ ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి) మార్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో బుధవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో ఉచిత గానుకుంటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పశు వులకు గాలికుంటు నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలు వేయడం మంచి కార్యక్రమం అన్నారు. పాడి రైతులు పశువుల రక్షణ కోసం అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి కృష్ణ, పశువైద్య సిబ్బంది భాస్కర్, గోపాలమిత్ర కిషన్, వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వెలికట్టలో
# పైపులైన్ పనులు ప్రారంభం



కొండపాక,ఏప్రిల్9 (ప్రజాజోతి):-మండలం వెలికట్ట గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ బూర్గుల మానస - సురేందర్ రావు ఆధ్వర్యంలో పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం ఉ పాది పతకం ద్వారా మంజూరు చేసిన రూ. 2 లక్షల నిధులతో పనులు చేపట్టారు. త్వరలోనే పనులు పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు.

## రాంపూర్ ఆలయంలో హిందూ
# కుటుంబాల మహా సమ్మేళనం

– తొగుట మండల హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు రాజిరెడ్డి



తొగుట, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): తొగుట మండలంలోని రాంపూర్ క్షేత్రం మదనానంద శారదాపీఠంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో మండల హిందూ కుటుంబాల మహా సమ్మేళనంను ఈ నెల 11 న నిర్వహించడం జరుగుతుందని తొగుట మండల హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంకష్టహర గణపతి హోమం నిర్వహించేందుకు సమితి నిర్ణయించిందని, హోమ ద్రవ్యముల పంపిణీ రాంపూర్ క్షేత్రంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ జట్టులోని కార్యకర్తలందరూ తప్పనిసరిగా హాజరై హోమ ద్రవ్యములు స్వీకరించిన అనంతరం తమతమ గ్రామాలలోని హిందూ కుటుంబాలకు అందజేయాలన్నారు. అన్ని గ్రామాల హిందూ సమ్మేళన సమితుల సభ్యులు హాజరై సమిదలు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు: కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్



కొమురవెల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేదల సంక్షేమం మరియు వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అలాగే గ్రామాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గృహ నిర్మాణ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రభుత్వంపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం
# భావోద్వేగాల శ్రేయస్సు పై అవగాహన

దుబ్బాక, ఏప్రిల్ 08 ( ప్రజా జ్యోతి) దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై బుధవారం జాతీయ టాస్క్ ఫోర్స్ లో భాగంగా అధ్యాపకులు విద్యార్థులలో మానసిక ఆరోగ్యం భావోద్వేగాల సామాజిక శ్రేయస్సు, విద్యార్థుల సంక్షేమం విద్యా ఒత్తిడికి డ్రపౌట్ కు వ్యతిరేకంగా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై డాక్టర్ మహమ్మద్ సాదత్ అలీ దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాహమ్మద్ సాదత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఆరోగ్యానికి భావోద్వేగాల నియంత్రణ లేకపోవడం ఒక కారణమని తెలిపారు. సామాజిక శ్రేయస్సు అనుసరించి విద్యార్థులు భావోద్వేగాలయిన కోపం, ద్వేషం,అసహనం,నిరాశ, మొదలుగునవి నియంత్రించుకొని తమలోని బలహీనతలను అధిగమించి, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధిలో భావోద్వేగాలు చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉండే బలాలను గుర్తించి, బలహీనతలను అధిగమించి నిత్యజీవితంలో వచ్చే సమస్యలను సులభంగా పరిష్కరించు కోగలుగుతారని తెలిపారు. భావోద్వేగాల నియంత్రణ లేకపోవునట్లయితే మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని అలాగే విద్యార్థుల్లో నిరాశ నిస్పృహాలు ఏర్పడతాయని తెలిపారు. నిజ జీవితంలో వచ్చేఅనేక సమస్యలకు నిపుణుల సహకారంతో తీసుకొని అధికమించినట్టయితే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ భవాని అధ్యాపకులు ,వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంతారం తండాలో మురుగు నీటి పరుగు

- అధ్వానంగా మారిన పారిశుద్ధ్య వ్యవస్థ
- మంచినీటి పంపు వద్ద పేరుకుపోయిన మురుగునీరు
- పట్టించుకోని పాలకులు



**తాండూరు ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం అంతారం తాండ గ్రామపంచాయతీలో మురుగునీటి కాలువలు నిర్మించకపోవడంతో నిత్యం మురుగు నీరు రోడ్లపైనే పరుగు పెడుతుంది. దశబ్ద కాలం నుండి ఈ కాలనీలోని మురుగు నీటి ప్రవాహం మధ్యనే నివాసాలు ఉంటూ అనేక రోగాలకు గురవుతున్నామని స్థానిక గిరిజన వాసులు చెప్తున్నారు. ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడినప్పటికీ ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్తలు రెండు పర్యాయాలు సర్పంచ్గా పనిచేసినప్పటికీ మా కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అంతారం గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉన్న సమయం నుండి ఇప్పటి వరకు కూడా ఏమాత్రం మార్పు రాలేదని గుర్తు చేశారు. గిరిజన తండాల అభివృద్ధి కోసం పాలన వ్యవస్థ గిరిజనుల చేతిలో ఉంటే అభివృద్ధి చెందుతుందనేది ఒట్టి మాటల వరకేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ మా కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని చెప్పారు. మంచినీటి పంపు వద్ద మురుగునీటి కుంటగా మారి దుర్వాసన వస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని గుర్తు చేశారు.

## ఇందిరానగర్ అంగన్‌వాడీకి మిరియాల ప్రీతమ్ సేవలు

- చిన్నారులకు చల్లని తాగునీరు,వృద్ధులకు బెంచీల సౌకర్యం



**శేరిలింగంపల్లి, 08 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలకు మిరియాల ప్రీతమ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయురాలు బాలమణి విజ్ఞప్తి మేరకు, పెరుగుతున్న ఎండల దృష్ట్యా చిన్నారులకు స్వచ్ఛమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండేందుకు వాటర్ ప్యూరిఫైయర్‌తో కూడిన ఫ్రిజ్‌ను అందజేశారు. అలాగే, స్థానిక వృద్ధుల అభ్యర్థన మేరకు కూర్చునేందుకు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్‌గా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజాద్, వంశీ, మాణిక్యం, టీచర్ బాలామణి, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## మానవ సేవయే మాధవ సేవ

"సుప్ర స్వచ్ఛత సంస్థ " చలివేంద్రం ప్రారంభం







**ఉప్పల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** సుప్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ గడ్డం సాయికిరణ్ నాయకత్వంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన"చలివేంద్రం"ను బుధవారం ఘనంగా ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు వివిధ కుల సంఘాల నాయకులు ప్రముఖులు పాల్గొని సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు బాటసారుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సుప్ర స్వచ్ఛంద సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ముద్దం నరసింహ యాదవ్

అస్మత్‌పేట్ 264వ డివిజన్‌లో 394 మందికి వైద్య పరీక్షలు






**బోయిన్ పల్లి, ఏప్రిల్ 08. (ప్రజా జ్యోతి) :** అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని సాయి సాగర్ ఎంక్లేవ్, మానసరోవర్ హైట్స్ మెయిన్ రోడ్‌లో ఆశామిత్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ శిబిరాన్ని ట్రస్ట్ నిర్వాహకులు సతీష్ పాస్టర్ మరియు మెర్సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో యశోద ఆస్పత్రి మరియు మెడ్విన్ ఆస్పత్రి డాక్టర్ల బృందం పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జాన్ పాల్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శ్రావణి (గైనకాలజిస్ట్), డాక్టర్ పల్లవి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ బాజీ (ఆర్థో), శాలిని ఐ స్పెషలిస్ట్ బృందం ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 394 మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే సృజనాత్మకత, నైతిక విలువల వికాసం : మిట్ట కోడూరు సర్పంచ్ పి.మాణిక్యం





**పరిగి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ పి. మాణిక్యం తెలిపారు. బుధవారం పరిగి మండలంలోని మిట్ట కోడూరు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ పి. మాణిక్యం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అనిత రాణి మాట్లాడుతూ, గ్రామంలోని 5 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు మహిళా సంఘాల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు జనార్దన్, అనంత, గ్రామ పెద్ద శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ఏ. కృష్ణయ్య, ఎం. నర్సింలు, రాజు, కవిత మేడం, తల్లిదండ్రులు అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోండి

- త్రిబుల్ వన్ సర్వే నంబర్ భూమిలో అక్రమ నిర్మాణం
- మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు
- అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోకపోతే కోర్టుకెళ్తాం
- బిఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్





**తాండూరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణం లోని త్రిబుల్ వన్ (111) సర్వేనెంబర్ లోని విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని ఏ విధమైన అనుమతులు తీసుకోకుండానే చేపట్టిన దుకాణాల సముదాయాన్ని నిర్మించడం వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో అనిత, తహసిల్దార్ తారా సింగ్ లకు 12 మంది కౌన్సిలర్లు చేసిన సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని వేరువేరుగా అందజే శారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ 111 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయాలంటూ కోరుతూ తాండూరు మున్సిపల్ కమిషనర్ తో పాటు, తాండూరు ఆర్డీవో తాసిల్దార్ కు వేరువేరుగా వినతి పత్రాలు సమర్పించామని చెప్పారు. తాండూరు నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ సర్వే నంబర్111లో గల కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రభుత్వ అనుమతులు లేనిదే నిబంధనలకు విరుద్ధంగా దుకాణ సముదాయాల నిర్మాణాలు జరుపుతున్నారని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన విద్యాల యానికి చెందిన భూమిని ఆక్రమిం చుకొని నిర్మాణం పనులు చేస్తున్నా రని గుర్తు చేశారు. ఇట్టి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు తీర్మానం చేసి సంతకాలు చేసిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డికి అందజేసినట్లు చెప్పారు. వెంటనే ఆ నిర్మాణం పనులను అడ్డుకొని నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో పాటు కోర్టుకు సైతం వెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికే కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణం పనులు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఇర్షాద్, జావిద్, యోగానంద్,అనిల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ గౌడ్, ఎజాస్,అనంత్ రెడ్డి, రుద్రు పాటిల్, తదితరులు ఉన్నారు.

# కోడంగల్‌లో 'ఇంటింటికి సిపిఐ'

- ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే ఇంటింటికి సిపిఐ
- సిపిఐ కోడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ఏప్రిల్ 08 ప్రజాజ్యోతి :** కోడంగల్ పట్టణంలో 'బుధవారం' ఇంటింటికి సిపిఐ' కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ గంటి సురేష్ కుమార్ ప్రజలను కలిసి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు దాటిందని గుర్తు చేశారు, దేశాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి విముక్తి చేసి తమ సమాజ స్థాపనకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు, భవిష్యత్తులో ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీకి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు, దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న నేటి ప్రజల సమస్యలు నిరుద్యోగం, అంటరానితనం, అవమానాలు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయని అన్నారు, దేశంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఖనిజ సంపదను కుల్లగొట్టి వడ వ్యాపారవేతల చేతిలో కట్టబెట్టెందుకు మాత్రమే పని చేస్తుందన్నారు, దేశంలో పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలన్నారు, మహిళలకు ఇస్తామన్నా 2500 రూపాయల పెన్షన్ తక్షణమే అమల్లోకి తేవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒకటవ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఇంటింటికి పర్యటించి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని రాబోయే రోజులలో సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తామని ప్రజల యొక్క గొంతుకగా ప్రభుత్వాలను నిధిస్తామని ప్రజా సమస్యలు పరిష్కారమయే దిశగా ఎర్రజెండా పోరాడుతుం దన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలన్నారు, రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రోమ్ నగరం తగలబడుతుంటే రోమ్ చక్రవర్తి పిడేలు వాయించిన చందంగా వ్యవహరిస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో బడంపల్లి బాబు, సావిత్రమ్మ, శామప్ప, భీమప్ప, బి. సాయప్ప, మొగులప్ప, ఆశమ్మ, శైలజా తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంలో భాగస్వాములు కావాలి

- రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు - శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** శిల్పా హిల్స్ సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఉదయ క్రిసెంట్ గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మీలాంటి మేధావులు, విద్యావంతులు దేశ అభివృద్ధిలో, వికసిత్ భారత్ లక్ష్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు. మీ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తాం... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చెయ్యాలి తప్ప అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిస్తూ బుధవారం మాదాపూర్ డివిజన్ ఉదయ క్రిసెంట్ గేటెడ్ కమ్యూనిటీ వాసులతో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ సిటిజన్ ఫోరం కన్వీనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు. శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మీలాంటి చదువుకున్న ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధి కి ,సమాజంలో మార్పు కొరకు మీ సహకారం ఉండాలని,12 ఏళ్ల క్రితం దేశం ఆర్థికంగా 12 వ స్థానంలో ఉండే ఇప్పుడు 4 వ స్థానంలో ఉన్నామని, 2014 లో మన ఎకనమి ?106.57 లక్షల కోట్లు ఉండగా ఇప్పుడు 2025 నాటికి ?331.03 లక్షల కోట్లనీ,ఎంత గొప్పగా దేశం అభివృధి చెందిందో ప్రతి ఒక్కరూ ఆలోచించి, మీ లాంటి వారు అందరికీ తెలియచేయాలని కోరారు, మోదీ దేశాన్ని చాలా శక్తి వంతమైన దేశం గా మార్చారు,మన సిద్ధాంతం ఎప్పుడూ సబ్కా సాథ్, సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్ అని,ప్రతి వర్గానికీ అభివృద్ధి, ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి యువకునికి అవకాశాలు అందించాలన్నదే మా లక్ష్యమని, డిజిటల్ ఇండియా,స్టార్ట్-అప్ ఇండియా,స్టాండ్ అప్ ఇండియా, మేకిన్ ఇండియా,వికసిత్ భారత్ లక్ష్యం గాస్వదేశీ వస్తువులను తయారీ,నగరాల్లో మంచి త్రాగు నీరు అందించడానికి అమృత 2.0,పరిసరాల శుభ్రతకు స్వచ్ఛ భారత్ ఇలా అనేక కార్యక్రమాల ద్వారా దేశ అభివృద్ధికి కృషి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,ఈ స్కీమ్స్ ను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు,మీ లాంటి చదువుకున్న వారు వినియోగించుకుంటే దేశం చాలా వేగంగా 1 స్థానానికి వస్తుందని తెలిపారు,కమ్యూనిటీ వాసులు మెరుగైన రహదారులు,ట్రాఫిక్ సమస్య, సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నిర్మాణం,మౌలిక వసతుల కల్పన ఇలా పలు సమస్యలు దృష్టికి తీసుకురాగా ఇవన్నీ ప్రభుత్వంతో,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు,అలాగే మీ అందరి సహకారాలు,సూచనలు, ఆశీర్వాదాలు ఉంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నవీన్, సభ్యులు రమణ రావు,ఉదయ్,వంశీ,తరుణ్, చంద్ర శేఖర్,కృష్ణయ్య,సూర్య తేజ,పూర్ణ చంద్ర రావు, శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్, ప్రొఫెషనల్ ఫోరం కన్వీనర్ బాల్దా అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్, ప్రధాన కార్యదర్శి శివ యాదవ్,నాయకులు శ్రీశైలం కురుమ, పవన్,రాజేశ్వర్ రెడ్డి,మహేందర్,బాలు నాయక్, యాదయ్య, ఆనంద్, కుర్మయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి






**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** రైతు బజారులో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశిం చారు. బుధవారం వికారా బాద్ పట్టణ కేంద్రంలోని రైతుబజార్‌ను సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు బజార్‌లో విక్రయ దారులకు సౌకర్యవం తంగా ఉండేలా దిమ్మెలు నిర్మించి షెడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు బజారులో రోడ్లు, మంచి నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి శ్రీకృష్ణకు ఘన నివాళి

- సిఆర్ ఫౌండేషన్ సభ్యులు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** సిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, మాజీ శాసనసభ సభ్యులు, విశాలాంధ్ర మాజీ సంపాదకులు, చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి గలవోడా గేయ రచయిత వేములపల్లి శ్రీకృష్ణ కు ఘన నివాళి. చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు వేములపల్లి శ్రీకృష్ణ 26వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. తొలుత సీ ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర రావు వేములపల్లి శ్రీకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వేములపల్లి శ్రీకృష్ణ తన తుది శ్వాస వరకు సిఆర్ ఫౌండేషన్ స్థాపనలో చేసిన కృషిని, ఆయన రచంచిన చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి గలవోడా గేయం ప్రాచుర్యాన్నీ గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా, శాసనసభ సభ్యునిగా, విశాలాంధ్ర సంపాదకుడిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం డైరెక్టర్, సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి.చెన్నకేశవ రావు, ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.రజిని, మహిళా సంక్షేమకేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోశ్యభట్ల కల్పన, సభ్యులు కనపర్తి జ్యోస్న, ఐ ఎస్ రాజు, వృద్ధాశ్రమ వాసులు, తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## కేసులు పెట్టిన భయపడేది లేదు

- రవికుమార్ యాదవ్
- చట్టపరంగా ధీటుగా ఎదుర్కొంటున్న బీఆర్ఎస్!




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి) :** మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ హాజరై, తనపై నమోదు చేసిన అసత్య, అక్రమ కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుకు సమాధానంగా లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ్ తో కలిసి మియాపూర్ సీఐకి అధికారిక రిప్లై లెటర్ సమర్పించారు. అదేవిధంగా,ఎమ్మెల్యే అరికాపూడి గాంధీ అనుచరులు నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ లీగల్ టీమ్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను పోలీసులకు సమర్పించింది. ఈ సందర్భంగా రవి యాదవ్ ధీటుగా స్పందిస్తూ ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైంది. ఒక్క కేసు పెడితే భయపడతామనుకుంటే అది వారి అజ్ఞానం అని అన్నారు. రవి యాదవ్ కి అండగా నిలుస్తూ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శుభరాజ్, వల్ల హరీష్ రావు,ఎర్రబెల్లి సతీష్ రావు,నవతా రెడ్డి, గోపురాజు శ్రీనివాస్, రామకిషన్ గౌడ్,రోజా, కిరణ్,విజయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆర్, కార్తికేయ, అలావుద్దీన్ పటేల్, సురేష్ యాదవ్, శ్రీకాంత్, సంగారెడ్డి, షేక్ జమీర్, శివరాజ్ ముదిరాజ్, మల్లేష్,గణేష్ రెడ్డి,మజిత్, సంతోష్ నాయుడు, ముజీబ్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్ మండలానికి ఎంపీ నిధులతో 4 బోర్ మోటార్లు మంజూరు

ముస్తాబాద్, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):
ముస్తాబాద్ మండలానికి చెందిన గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ నిధుల ద్వారా 4 బోర్ మోటార్లు మంజూరు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ తెలిపారు. మంజూరైన బోర్ మోటార్ల వివరాలు ఇలా ఉన్నాయి: తెర్లుమద్ది గ్రామానికి 1, మొర్రాయిపల్లె గ్రామానికి 1, ముస్తాబాద్‌కు 2 బోర్లు కేటాయించారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్



కుమార్ ముస్తాబాద్ పర్యటన సందర్భంగా వేసవిలో తాగునీటి కొరత సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ఎంపీ ల్యాండ్స్ ద్వారా ఈ బోర్ల మంజూరు జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు తెర్లుమద్ది గ్రామంలో తాగునీటి కోసం బోర్ త్రవ్వింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్, తెర్లుమద్ది గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ (నవీన్), సెక్రటరీ సౌజన్య, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగు అంజగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, బూత్ అధ్యక్షులు చిర్రం మహేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ధను, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళ శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను సరఫరా చేసింది. కాగా బుధవారం గంగాధర





మండలం మధురానగర్ గ్రామంలోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లోని 140 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది హాజరు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి స్మార్ట్ ఫోన్ లను సక్రమంగా వినియోగించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర ప్రాజెక్ట్ సిడిపివో సల్వాజి నర్సింగారాణి, గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో ధమ్మని రాము, అంగన్వాడి సూపర్వైజర్లు సంతోషి, రేణుక, సుధారాణి, మస్రత్, మిషన్ వాత్సల్య సామాజిక కార్యకర్త కవిత దేవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అవార్డు గ్రహీత మల్లేశంకు సన్మానం

### శాలువాతో సన్మానించిన అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్

ధర్మారం,ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి న్యూస్):
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన సుంచు మల్లేశం ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం ఆయనకు ఘన సన్మానం జరిగింది.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బంజేరుపల్లి తండా అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నున్సావత్ మోతిలాల్ నాయక్ శాలువాతో మల్లేశంను సత్కరించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజ్మీర బాలునాయక్,ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర రమేష్ నాయక్,నున్సావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి,బీఆర్ఎస్ పార్టీలచెత్త రాజకీయాలు

### పాడి కౌశిక్ రెడ్డి,బండి సంజయ్ కుమార్ డబుల్ డ్రామాలు
### కేంద్రమంత్రిగా బండి సంజయ్ కుమార్ చేసింది ఏంటి: సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):
కరీంనగర్ లో డంపు యార్డు విషయంలో బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు చెత్తతో చెత్త రాజకీయాలు చేస్తున్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం స్థానిక నగరం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్మార్ట్ సిటీ నిధులలో కోట్ల రూపాయలు కొల్లగొట్టి అవినీతి పాలన చేశారని మండిపడ్డారు. కరీంనగర్ లో గుట్టలు గుట్టలుగా చెత్త పేరుకు పోవడానికి ప్రధాన కారణం గత బిఆర్ఎస్ పార్టీ అసమర్ధ పాలన కాదా అని ప్రశ్నించారు. గత ఏడాదిజనవరి 24 న కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో తెగ హడావిడి చేసి డంపు యార్డ్ సమస్యకు పరిష్కారం చూపుతామన్న బండి సంజయ్ కుమార్ ఇప్పుడు డంపు యార్డు విషయంలో రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. చెత్తను తరలిస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓట్లు దండుకున్నారని ఆరోపించారు. కరీంనగర్లో ఒకటి హుజురాబాద్ లో మరొకటి మాట్లాడుతూ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ లోని డంప్ యార్డ్ లో చెత్తను తొలగించే విషయంలో బండి సంజయ్ కేంద్రం నుంచి ఒక్క రూపాయి అయినా తెచ్చారా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాను దాచి కరీంనగర్ ను కేంద్రమే అభివృద్ధి చేస్తుందని అబద్ధాలు చెప్పారని, ఇప్పటికైనా ప్రజలకు భ్రమలు కల్పించడం మానుకోవాలని అన్నారు. హుజురాబాద్ లో బీఆర్ఎస్ బిజెపి నేతలు దీక్షల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఉరేసుకొని చస్తామంటూ పల్టీలు కొడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్,బిజేపీ పార్టీల వారిని ప్రజలు ఉరికించి కొట్టే రోజులు



దగ్గరలోనే ఉన్నాయని నరేందర్ రెడ్డీ హెచ్చరించారు. కరీంనగర్ లోని డంప్ యార్డు లో చెత్తను పూర్తిగా తొలగించి వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి ఎటువంటి నిల్వ లేకుండా చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని అన్నారు. చెత్త నిల్వ లేనప్పుడు అది సిర్సపల్లి లో ఏర్పాటు చేసిన ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు.ఇప్పటికైనా డంప్ యార్డ్ విషయంలో బిజెపి బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో తాజొద్దీన్,పిట్టల రవీందర్,కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,వరాల నర్సింగం,పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి,నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సరిల్ల ప్రసాద్,ఇక్రమ్ సిఖిందర్,కొట్టెప్రభాకర్,ఖలీల్,దేవేందర్ పటేల్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు కేంద్రాన్ని మహత్తరంగా తీర్చిదిద్దండి..

### చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయండి..: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):
కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మహత్తరంగా తీర్చేదిద్దాలని ఇందుకు వైద్యాధికారులు వైద్య నిపుణులు సిబ్బంది కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేఫ్ మదర్స్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాతా శిశు కేంద్రంలో అన్ని విభాగాలను సందర్శించారు. గైనకాలజిస్టులు పిల్లల వైద్య నిపుణులు రేడియాలజిస్టులతో చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు. అదనంగా ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మెటర్నిటీ వార్డులు స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పోషకాహారానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి



పోషకాహారం అందించాలని ఆదేశించారు. పోషకాహారానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఇండెంటు సరిచూసుకోవాలన్నారు. సమయానికి చిన్నారులకు ఆహారం అందించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డీఈఐసి) ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు.. వివిధ వ్యాధులతో చికిత్స పొందుతున్న వారు.. శారీరకంగా మానసికంగా ఎదుగుదల తక్కువ ఉన్నవారు పుట్టుకతో వచ్చిన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకుఅత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య బృందానికి సూచించారు. వారికి అన్ని విధాలుగా వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ ఆస్పత్రిలకు దీటుగా ఏమైనా వైద్య పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. చిన్నారులకు ఏ లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ఏ ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొత్తానికి కరీంనగర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం అంటే చిన్నారుల వైద్య సంరక్షణ విషయంలో మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు



మాతా శిశు ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు అందరూ కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నారుల వైద్య సంరక్షణ చర్యలకు సంబంధించి సౌకర్యాలు.. సదుపాయాలు ఇతరత్రా అధునాతన పరికరాలు అందించే విషయంలో ఏ సహాయం కావాలన్నా అందిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య బృందం కృషి చేయాలని సూచించారు. చిన్నారులు వారి తల్లిదండ్రులతోనూ వైద్య సేవల విషయంలో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ జి వీరారెడ్డి, ఏఆర్ఎంఓ నవీనా, సుధాకర్, డిప్యూటీ సూపరిండెంట్ ఉదయ్ ఆదిత్య గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయోద్యమానికి ఊపిరి పోసిన, స్వతంత్ర పోరాటాన్ని మలుపు తిప్పిన రియల్ హీరో బంకించంద్ర ఛటర్జీ

### ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ

వేములవాడ,ఏప్రిల్,8:ప్రజాజ్యోతి
బెంగాలీ సాహిత్యపితామహుడు, వందేమాతరం గీత సృష్టికర్త బం



కించంద్ర ఛటర్జీ 132వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో ఛటర్జీ చిత్రపటానికి పూలమా లలువేసిఘననివాళులుఅర్పించడం జరిగింది.
ఈ స ంద ర్భంగాప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మా ట్లాడుతూ " ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర ఛటర్జీ అగ్రగణ్యుడని, బెంగాలీ సాహిత్యాన్ని కాక సమస్త భారతీయ సాహిత్యాలను ఆయన ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేశాడ ని, పూర్వకాలంలో కానీ ఇటీవల కాలంలో కానీ ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరా టంలో స్వాతంత్ర్య సమర చరిత్ర లో ఒక మహాకవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జను లను ఉత్తేజపరిచి ఉద్యమిం పజేసిన సంఘటన బంకించంద్రు డి విషయంలో లాగా మరొక దే శంలో మరొక దేశ స్వాతంత్రోద్య మంలో సంభవించలేదని, బంకిం చంద్రుడి వందేమాతరం నినాదం లేని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఊహించలేమని, ఆనాడు బ్రిటిష్ వా రు వెయ్యి ఫిరంగులు ఎత్తి పెడితే మన భారతీయులు వందేమాత రం నినాదంతో వేయి ఫిరంగుల కు మించిన భయాన్ని బ్రిటిష్ వా రిలో పుట్టించారని, వందేమాత రం అని పసిపిల్లల నుంచి వృద్ధు ల దాకా నినదించారని, వందేమాతర గీతం తారకమంత్రంగా పని చేసి గొప్ప స్ఫూర్తిని, ఉద్యమ కాంక్షను రగిలించి శక్తివంతమైన జాతీయ గీతం అయినదని, నర నరాల్లో దేశభక్తిని నింపిన వందే మాతర గీతంలో భారతదేశ గొప్ప తనం తెలుస్తుందని, బ్రిటిష్ వారి మెడలు వంచిన సమరఘోషే వం దేమాతరం అని, దీన్ని 1870లో ఆయన రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమరయోధు లకు ప్రధాన స్ఫూర్తిగా నిలిచింద ని, బెంగాలీలో ఆధునిక నవలల కు పునాది వేశారని, ఆయన నవ లలు సాహిత్య వాహనంగా గద్యా న్ని బలోపేతం చేశాయని, ఆయ న నవలలు ముఖ్యంగా ఆనంద మఠం,భారతీయసంస్కృతి,దేశభక్తి ఆత్మగౌరవాన్ని పెంపొందిం చాయని, బంకిమ్ చంద్ర చటర్జీ కేవలం రచయిత మాత్రమే కాదు, సమాజంలోని దురచారలను నిరశించారు రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్ చంద్ర చటోపాధ్యాయ వంటి ప్రముఖులకు ఆయన మార్గదర్శకుడని, బంకించంద్ర ఛటర్జీ కేవలం నవలా రచయిత గా కాకుండా, దేశభక్తిని మరియు జాతీయ చైతన్యాన్ని పెంపొందిం చిన మహనీయుడి చరిత్ర గుర్తిం చుకుంటుంది.

## కొలనూరులో సన్న బియ్యం పంపిణీ పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి జిల్లా కొలనూరు లో ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు ఆకస్మికంగా పరిశీలించారు. రేషన్ దుకాణానికి చేరుకుని నిల్వలు, పంపిణీ విధానం, బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రాబోయే మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయా అని స్థానిక డీలర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



పంపిణీ అవుతున్న బియ్యం పరిమాణం, నాణ్యతపై స్పష్టత తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన ప్రజలతో కూడా మాట్లాడి, వారికి సకాలంలో బియ్యం అందుతున్నాయా? డీలర్ ఏమైనా ఇబ్బంది పెడుతున్నాడా? అనే అంశాలను తెలుసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ స్వయంగా కొంతమంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసి వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజంగా అర్హులకు చేరాలని, ఎలాంటి అక్రమాలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఇంటింటా వాసవి
# పూజలు నిర్వహించాలి: కాటేపల్లి



**సత్తుపల్లి ఏప్రియల్08(ప్రజా జ్యోతి)** పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో కనిగొళ్ళ గోపాలకృష్ణ ఇంటి వద్ద మైలార్ శ్రీ సుగంధం రాంబాబు ఇంటి ఆవరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించి, వాసవి చరిత్ర పారాయణ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి గ్రేటర్ అధ్యక్షులు కాటేపల్లి దుర్గారావు మాట్లాడుతూ ఈ యొక్క సదవకాశాన్ని ఆర్యవైశ్యులంతా సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఇంటిలోనూ వాసవి మాత పూజా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ పోలిశెట్టి శ్రీ శివకుమార్, కనిగొళ్ళ గోపాలకృష్ణ, కనిగొళ్ళ వినయ్ దంపతులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు.తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సాహం ఇవ్వాలి

– భద్రగిరి మార్ట్ సిబ్బందికి ఏపీఓ డేవిడ్ రాజ్ సూచనలు





**భద్రాచలం, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి:** ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో గిరిజనులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు నూతనంగా ప్రారంభించిన భద్రగిరి మార్ట్‌లో విక్రయిస్తున్న ఆర్గానిక్ నిత్యావసర సరుకులపై వినియోగదారులకు పూర్తి సమాచారం అందించే బాధ్యత మేనేజర్, సిబ్బందిపై ఉందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (ఏపీఓ) జనరల్ డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి భద్రగిరి మార్ట్‌ను సందర్శించిన ఆయన, అక్కడ విక్రయిస్తున్న నిత్యావసర సరుకుల వివరాలు, స్టాక్ ఎంట్రీలు, అమ్మకాల రికార్డులను పరిశీలించారు. సరుకుల నిర్వహణ విధానం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వినియోగదారులకు అందించే సరుకులు ఆర్గానిక్, సేంద్రియ పద్ధతుల్లో గిరిజన రైతులు ఉత్పత్తి చేసినవే కావాలని ఆయన సూచించారు. అలాగే స్వయం సహాయక సంఘాలు సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను నడుపుతున్న గిరిజన మహిళలు సరఫరా చేసే నిత్యావసర వస్తువులను మాత్రమే విక్రయించాలని చెప్పారు.భద్రగిరి మార్ట్‌కు వచ్చే సరుకులను ఆర్డర్ ప్రకారం స్వీకరించి, వెంటనే నాణ్యతను పరిశీలించి స్టాక్‌లో నమోదు చేయాలని సూచించారు. సరుకులను ఆకర్షణీయంగా ప్యాక్ చేసి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. విక్రయించే అన్ని వస్తువులు ఎంఆర్పీ ధరల ప్రకారమే ఉండాలని పేర్కొన్నారు.వినియోగదారులు కొత్తగా ఆర్గానిక్, పోషకాహారానికి సంబంధించిన ఉత్పత్తులు కోరితే వాటి వివరాలను సేకరించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ (పవర్) వేణు, జేడీఎం హరికృష్ణ, జీసీసీ మేనేజర్ జయరాజ్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి, సిబ్బంది శ్రీనివాస్, సాయి చంద్, కార్తీక్, ఝాన్సీ లక్ష్మి, నవ్య, భవ్య, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డకు డాక్టరేట్

– కొత్తగూడెం పాలిటెక్నిక్‌కు గౌరవం తెచ్చిపెట్టిన అంగోత్ తారాసింగ్



**కొత్తగూడెం, ఏప్రిల్ 8 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ శాఖాధిపతి అంగోత్ తారాసింగ్ డాక్టరేట్ పట్టా సాధించి కళాశాలకు, జిల్లాకు గౌరవాన్ని తీసుకొచ్చారు. గిరిజన సమాజానికి చెందిన ఆయన సాధించిన ఈ విజయంపై పలువురు అభినందనలు తెలియజేశారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో సోలార్ ద్వారా రేడియల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో యాక్టివ్ మరియు రియాక్టివ్ పవర్‌ల నియంత్రణ అనే అంశంపై చేసిన పరిశోధనకు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలు పూర్తి చేసి ప్రస్తుతం కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శాఖాధిపతిగా పనిచేస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు ఆరు సంవత్సరాల పాటు కృషి చేసి పి.హెచ్.డి పట్టా సాధించారు. ఈ సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ గిరిజన ఉద్యోగుల సంఘం కొత్తగూడెం పాలిటెక్నిక్ యూనిట్ తరఫున ఆయనను సన్మానించారు. టీజీ పి.ఏ.ఎల్.ఏ సంఘం నాయకులు దారావత్ శ్రీనివాస్ నాయక్, భూక్యా కష్ట నాయక్, గుగులోత్ స్వప్న మాట్లాడుతూ తారాసింగ్ సాధించిన విజయం గిరిజన జాతికి గర్వకారణమని విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం తారాసింగ్ మాట్లాడుతూ తన విద్యా ప్రయాణంలో సహకరించిన సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి శ్రీదేవసేన, సెక్రటరీ పుల్లయ్య, కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్, సహచర అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఏప్రిల్ 10న భద్రాచలంలో
# ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం

– కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ – ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరు

**భద్రాచలం, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి:** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్‌లో ఏప్రిల్ 10న ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఆమెతో పాటు పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా ఉన్నతాధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు, ఆదివాసి పెద్దలు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివాసి గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పరిమితులు లేకుండా మొక్కజొన్న
# పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**చింతకాని ఏప్రిల్ 08ప్రజాజ్యోతి ప్రతినిధి :**చింతకాని మండల తెలుగు రైతు సంఘం మరియు మండల పార్టీ డిమాండ్ చింతకాని మండలం టిడిపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో చింతకాని మండలంలో రైతులు పండించిన మొక్కజొన్నలు 26 క్వింటాల వరకే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం విధించిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని రైతుల దగ్గర ఉన్న మొక్కజొన్నలు మొత్తం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎకరానికి 40 క్వింటాల్ దిగుబడి వస్తే కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటన ఇవ్వడం వల్ల మిగతా పంట ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారన్నారు ప్రైవేట్ వ్యాపారస్తులు కేవలం 1800 రూపాయల ధరకే కొనడం వల్ల రైతు కింటాకు 600 రూపాయల దాకా నష్టపోవాల్సి వస్తుందని వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతు దగ్గర ఉన్న గింజతో సహా కొనుగోలు చేయాలని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు అలాగే కౌలు రైతులు ముందుగానే కౌలు చెల్లించి పెట్టుబడి పెట్టి ప్రైవేటు వ్యాపారస్తులు దగ్గర బ్యాంకు దగ్గర అప్పులు తెచ్చి ప్రయాసలు కూర్చి పంట పండిస్తే కౌలు రైతుల వద్ద కూడా ఆంక్షలు విధిస్తున్నారని వెంటనే కౌలు రైతులు కూడా ఆదుకోవాలని మండల టిడిపి ఉపాధ్యక్షులు న నక రామారావు కోరినారు నాగులవంచ పాతర్లపాడు పొద్దుటూరు తదితర గ్రామాల్లో వెంటనే మార్క్ పేడ్ కేంద్రాలను తెరచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని ఏటుకూరి రవి డిమాండ్ చేశారు ఈ పత్రిక సమావేశంలో మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ సీనియర్ నాయకులు న నక గోపాలరావు బండి ప్రసాద్ కూచిపూడి సతీష్ కేతపోయిన సురేష్ పొనుగోటి బాబు రావు కిలారి గోపి పొనుగోటి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి: రెహనా కమల్

– బడిబాటతో విద్యార్థుల నమోదు పెంపు: ఎంఈఓ






**సత్తుపల్లి ఏప్రియల్08(ప్రజా జ్యోతి)** పట్టణంలోని యుపిఎస్ రోడ్ లోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, ఎం ఈ ఓ రాజేశ్వరరావు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిద్వారా విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంపు, అలాగే పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి పిల్లవాడు పాఠశాలకు హాజరు కావడం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఎన్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపు, డ్రాప్‌ఔట్‌ల నివారణ, నాణ్యమైన విద్య అందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఆర్. శైలకుమారి మాట్లాడుతూ ఈ పాఠశాలలో అత్యధిక అడ్మిషన్స్ ఇచ్చి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రముఖులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఉమా, రాణి కుమారి,సరిత మాజిద్,వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కృష్ణకుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరి, నాణ్యమైన విద్యను పొందేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్
# ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– అత్యాధునిక వసతులతో

పోనేకల్లులో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం

– చదువుతో పాటు క్రీడలను

ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన

– పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోనేకల్‌లో చేపట్టిన

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు,విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని ,భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల వైద్య నిపుణుడిని ఘనంగా
# అభినందించిన ఉపాధ్యాయ సంఘం



**భద్రాచలం, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న భద్రాచలానికి చెందిన ప్రముఖ బాల వైద్య నిపుణుడు డాక్టర్ క్రాప విజయ్‌ను తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకత్వం బుధవారం ఘనంగా అభినందించింది. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆయన సేవలను ప్రశంసించింది. సమాజానికి ఆయన అందిస్తున్న వైద్య సేవలు ఆదర్శప్రాయమని కొనియాడింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ క్రాప విజయ్ అందుకున్న ఈ గౌరవం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా భద్రాచలం ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఆయన సేవలు మరింత విస్తరించి సమాజానికి మరిన్ని మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.అనంతరం, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు గాను డాక్టర్ విజయ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 7న నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయబడింది.చిన్నారుల ఆరోగ్యానికి అంకితభావంతో సేవలందిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ విజయ్, ఆర్థికంగా బలహీన వర్గాలకు అందుబాటులో సేవలు అందించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. అనేక కుటుంబాలకు ఆశాకిరణంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు, ఖజాంచీ ఆశలత, కన్వీనర్ సైదులు, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల బాధ్యులు జి వెంకటేశ్వర్లు, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగొండ పిహెచ్ సిలో గర్భిణీలకు టీకాలు

### –పాల్గొన్న హెచ్ఈఓ పవర్ రవీందర్

నేరడిగొండ, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు క్రమబద్ధమైన టీకా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్



ముఖ్య అతిథులుగా హాజరై ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హెచ్ ఈ ఓ మాట్లాడుతూ చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా వివిధ రకాల ప్రాణాంతక వ్యాధుల నుండి వారిని రక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో మాతాశిశు సంరక్షణ అత్యంత కీలకమని, అందుకే ప్రతి బుధవారం నిర్వహించే ఈ టీకా కార్యక్రమానికి అర్హులైన వారందరూ హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పవార్ అమ్మిబాయి, ఆశా కార్యకర్తలు గీత, రజినీ, జయమ్మ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీం ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎలిమినేటి నరసింహారెడ్డి

### అభినందించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):
తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53,56 డివిజన్ ల పరిధిలోని మన్నెగూడ శివాజీ క్రికెట్ గ్రౌండ్ లో బుధవారం టీం ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు, బిజెపి రంగారెడ్డి జిల్లా రూరల్ జిల్లా నాయకులు నారాయణ యాదవ్, దేవేందర్ విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించడం. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు బూర





నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి అభినందనీయులన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని, ఇటువంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయి అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఖేలో ఇండియా ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తునడంతో క్రీడారంగంలో భారత్ ఎన్నో అద్భుతాలు సృష్టిస్తుందన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహారెడ్డి, ఏఎన్ఆర్ టీం మంచి కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్న గొప్ప ఆలోచనతో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహారెడ్డి ఆలోచన గొప్పదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి గొప్ప నాయకుడిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన వైద్య బృందానికి అభినందనలు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.
ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ గారు ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి గారు నాలుగో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ గారికి చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో



సూపరింటెండెంట్‌ను, వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ మరియు సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం

**సోయాబీన్ ఉత్పాదకతలో అగ్రస్థానంలో తెలంగాణ**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**

**రెండో రోజు సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**

**సోయాబీన్ పంట పరిశోధనలు, సాగుపై పిజెటిఎయులో ప్రారంభమైన 3 రోజుల వార్షిక సమావేశాలు**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):
2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పేర్కొన్నారు. సోయాబీన్ పంట పై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ సమావేశాల రెండవ రోజున రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, అలాగే సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటగా సోయాబీన్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోయాబీన్ పంట ఉత్పాదకతలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నప్పటికీ, పంట విస్తీర్ణంలో కొంత వెనుకబడి ఉందని, 2047 కల్లా సోయాబీన్ విస్తీర్ణం కూడా గణనీయంగా



పెంచేందుకు తగిన కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సోయాబీన్ పంటలో అధిక దిగుబడి, ఉత్పాదకత నిచ్చే వంగడాల రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తద్వారా రైతులకు ఆదాయం పెరగడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అలాగే వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల అభివృద్ధి ఎంతో అవసరమని, అధిక నీటి ఒత్తిడిని తట్టుకునే రకాల రూపకల్పన కూడా సోయాబీన్ లో అవసరం ఉందని ఆయన వివరించారు. ఈ మూడు రోజుల సమావేశాల్లో వచ్చే సూచనలను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుందని చెప్పారు. సోయాబీన్ అఖిల భారత సమన్వయ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే హెచ్ సింగ్, ప్రాజెక్ట్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో సోయాబీన్ విస్తీర్ణం ఉత్పత్తిలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని, అయితే, ఉత్పాదకతలో మాత్రం వెనకబడి ఉందని తెలిపారు. సోయాబీన్ పంట సాగులో 1999 వ సంవత్సరం గోల్డెన్ పీరియడ్ అని చెప్పవచ్చని, ఆ ఏడాది ఎంతో పురోగతిని సాధించినట్లు వివరించారు. సోయాబీన్ సాగులో అనేక ఒడిదుడుకులు ఉన్నాయని, ఒక స్థిరత్వాన్ని చేరుకోలేకపోతున్నట్లు తెలియజేశారు. సోయాబీన్ ఉప ఉత్పత్తులను కేవలం పశుదానాగా మాత్రమే వాడుతున్నారని, అయితే ఇది ప్రోటీన్ రూపంలో ఆహారంగా పొందడానికి అనుకూలమని, ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సోయాబీన్ పంట సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యం తట్టుకునే సహజత్వాన్ని కలిగిన గుణం ఉందని వివరించారు. పంట విస్తీర్ణం పరంగా తెలంగాణ వెనుక బడి ఉన్నప్పటికీ, ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందని వివరించారు. 2047 సంవత్సరాని కల్లా దేశంలో40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే కాకుండా, 30 క్వింటాళ్ల ఉత్పాదకతను సాధించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతనూనె గింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్కే మాతూర్, మాజీ వైస్ ఛాన్సలర్ ఎస్ కె రావు ,తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతు ర్యాష్ డ్రైవింగ్‌కు ముగ్గురు బలి

మొదటిపేజీ తరువాయి..

హస్తినాపురం వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మద్యం మత్తులో కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి.. ద్విచక్ర వాహనాన్ని, నడిచి వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. వీరిని వంద మీటర్ల వరకు ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఘటనలో ద్విచక్రవాహంపై వెళ్తున్న మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ మృతి చెందారు. రోడ్డుపై నడిచివెళ్తున్న మరో యువకుడు కూడా మృతి చెందాడు. దీంతో కారు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. డ్రైవర్‌ను తమకు అప్పగించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. భారీగా పోలీసులు మోవరించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

మొదటిపేజీ తరువాయి..

రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025



ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్–2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి–మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్–సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనరీ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది–కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి–2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్ పోస్టులో ఏసీబీ తనిఖీలు

### 2 లక్షలు లంజలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సీఐ కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్

### నకిలీ పాస్పోర్టులో చాడ్సెట్ దాఖలు చేసేందుకు 5 లక్షలు డిమాండ్

### 2 లక్షలు నగదు తీసుకుంటుండగా రిలేటెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

### సీఐ సంపతి కనకయ్య ఇంట్లో ఏసిబి సోదాలు 33.97 లక్షల నగదు, ఆస్తి పత్రాలు స్వాధీనం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)
ఓ కేసులో చార్జిషెడ్ దాఖలు చేసేందుకు ఐదు లక్షలు లంచం డిమాండ్ చేసి రెండు లక్షల నగదు తీసుకుంటుండగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔవుట్ పోస్ట్ సిఐ సంపతి కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్ ఏసీబీ అధికారులకు రిటైంటెడ్ గా పట్టుబడ్డకటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. రంగారెడ్డి రేంజ్ ఎసిబి డీఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నకిలీ పాస్ పోర్ట్ కేసులో నీరస్తులుగా ఉన్న ఒక ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయడం ఏమనగా అంటే తనకు కేసు నుండి విముక్తి కలిగించాలంటే 15 లక్షల లంచం









ఇవ్వాలని ఆర్జీఐఏ ఔవుట్ పోస్ట్ ఎస్సై సిద్దేశ్వర్, సిఐ సంపతి కనకయ్య డిమాండ్ చేశారని, అనంతరం ఐదు లక్షలు అయినా ఇవ్వాలని లేకపోతే నకిలీ పాస్పోర్ట్ కేసులో చార్జిషీట్ వేయడం ఆలస్యం చేయడంతో పాటు తమ కుటుంబ సభ్యులను సైతం కేసులో చేరుస్తానని చెప్పడంతో తాను 5 లక్షల లంచం ఇవ్వ ఇచ్చుకోవాలని చెప్పి 2 లక్షలు బేరానికి కుదుర్చుకున్నాడు, ఏసీబీ ఆఫీసు నుండి రెండు లక్షల నగదును ఫిర్యాదుదారునికి ఇచ్చి ఎస్సై సిద్దేశ్వర్, సిఐ సంపతి కనకయ్య లకు లంచం ఇస్తుండగా రెడ్ అండ్ రెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం అవుట్ పోస్ట్ సిఐ సంపతి కనకయ్య నివాసంలో కూడా తనిఖీలు నిర్వహించి 34.97 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడంతో పాటు కొన్ని ఆస్తి పత్రాలను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ బ్యాండుకు తరలించడం జరిగిందన్నారు. ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఏసిపి టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ తోపాటు ఏసీబీ తెలంగాణ వాట్సప్ 9440446106 వాట్సప్ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరువాత తెలంగాణపై ఫోకస్

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967